శారదా శాసనము నిజాంరాష్ట్రములో తప్పక అమలు జరుపవలెను

శ్రీహరవిలాస శారదాగారిచే ఢిల్లీ శాసనసభలో ప్రవేశపెట్టబడి, పలుప్రమాణములపై ఆమోదింపబడినను, శారదాబిల్లు,

౧. బిల్లు నుల్లంఘించినవారిపై ప్రభుత్వము వారు స్వయముగా చర్యతీసుకొను అవకాశము లేకపోవుటయు,

౨. స్వదేశ సంస్థానములలోనూ, ఫ్రెంచి యిండియాలోనూ, బిల్లు వర్తింపకుండుటయు,

౩. వందరూపాయిలు ధరావతుకట్టి కేసు పెట్టుటకు యెవరును ముందంజవేయక పోవుటయు, ఒకవేళ కేసు పెట్టబడినను, ౧౫ దినములలో అపరాధము విధించుటచే, వివాహములోని యితరకష్టములలో యిదియొక కష్టముగా భావించి, నిర్భయముగా చెల్లించుటయు, మొదలగు లోపములను కలిగి యున్నందున శారదా బిల్లువలన పరిపూర్ణ ప్రయోజనము చేకూరుటలేదు. కేవలపేరుగా బాల్యవివాహములు బాహాటముగా జరుగుచునేయున్నవి.

అయితే ఫ్రెంచియిండియాలోనూ, శారదా బిల్లు వర్తించునటుల అచ్చటి ఆంగ్లేయులు ప్రయత్నించినారు కొన్ని స్వదేశసంస్థానములలోగూడా, యీబిల్లు అంగీకరింపబడినది. కాని నిజాంరాష్ట్రములో, నేటివరకు అమలుజరుపనిది శారదాశాసనముకల నిష్ప్రయోజనము లేదు. వేలయనర్ బ్రిటిషు, ఆంధ్రుల నేకులు, నిజాంరాష్ట్రములలో బాల్యవివాహము లు చేసుకపోవుచున్నారు.

హైదరాబాదు శాసనసభలోనూ బాల్య వివాహనిషేధశాసనము ప్రవేశపెట్టబడినది. గను శాసనసభ్యులు, బాల్య వివాహములవలన వ్యాధులనుగమనించి, పటుదలవహించి, బిల్లునా మోదించుట వారి కనీసధర్మము.

బ్రిటిషుయిండియా పౌరుల వివాహముల గావించుకొనివచ్చినను, నిజాముపౌరుడు గాక పోవనియు. తప్పక కస్టము లేదనియు అఫీ ప్రాయపడి మద్రాసు హైకోర్టు వ్యాయమూర్తిగారు గతసంవత్సరము డిసెంబరులో ఒక కేసులో తీర్పునిచ్చినారు. ఇది బ్రిటిషుయిండియా శాసనమును భంగముచేయుచున్నది. కాని నిజాం రాష్ట్రములో నివారికి వర్తించుటకు బాల్యవివాహ నిషేధ శాసనము తప్పక ఆమోదింపవలసియున్నది.

బాల్యవివాహములు, హిందూమతములో నిర్వర్తింపబడుచున్న విషయము. విద్యాగంధముగల ప్రతివారికి తెలియనివికావు. నిజాం వారు రాష్ట్రమున, తాలుకాలు, పల్లెలు, పట్టణములు నిందుకు మినహాయింపు లేదా?

ఏ ప్రాంతమున, ఏదేశమున, రజస్వలానంతర వివాహము లాచరించుచున్నారో, ఆ ప్రాంతములో, ఆదేశములో, వృద్ధి గాంచుచు, స్త్రీలు సుఖమనుభవించుచున్నారు. గనుక హైదరాబాదు రాజ్యంలోగూడ బిల్లు తప్పక ఆమోదింపవలెను—

పూర్వకాలములలోనూ, రజస్వలానంతరవివాహములేయుండెడి, వకో నొకకాలమున, బాల్యవివాహముల మప్పుడు పెట్టబడినటుల చరిత్ర చెప్పుచున్నది. రజస్వలానంతరవివాహములనే శాస్త్రములు అంగీకరించుచున్నవి. పురాణములలోగూడా ప్రౌఢవివాహములే వర్ణింపబడినవి. వైద్యశాస్త్రముగూడా నిదేచెప్పుచున్నది. గనుక హిందూమతశ్రేయమునే ప్రధానముగా భావించి, విద్యాధికులెల్లరు బిల్లును ప్రోత్సహించి శాసనము చేయుట విధియైయున్నది.

బాల్యవివాహములు నిర్మూలింపబడినచో, హిందూమతములోని, అనైకమత్యము, దారిద్ర్యము, దుర్బలత, అజ్ఞానము, అవిద్యలోనగు సంఘమున నాశనమై తేజోవిరాజితమగును.

ఇట్లు

అనుల రాజయ్యగుప్త

కార్యదర్శి.

ఆర్యవైశ్య యువజనసంఘము

తిరుమలగిరిబజారు [దక్కను]

హిందూ బాలికల వసతిగృహము

ఈవసతిగృహస్థాపనమును గురించి గోలకొండ పత్రికలో ప్రేమికులు కొందరు వ్రాసియున్నారు. శ్రీమతి ... సుందరమ్మగారు ప్రకటించియున్నారు. ఇట్టి సంస్థయొక్క ఆవశ్యకతను గురించి వేరొకరు నొక్కి చెప్పవలసియుండదు. వరంగల్లు, కరీంనగరము, నల్లగొండ, మెదక మున్నగు ప్రాంతములనుండి బాలికలు విద్యాలయముల నభ్యసించవలెనన్నను హైదరాబాదులో తగిన వసతిగృహము లేకపోవుటచే ఇంతవరకు చదువు సాగలేదు. మాకున్న కొన్ని బాలికల కొరకు ప్రత్యేకవసతిగృహమును ఏర్పాటుచేయుట అవశ్యకమని తలంచియుంటిని. గాని హిందూబాలిక లందరికి వసతిగృహమేర్పడిన అందరికి అవకాశముండును. ఈ యుత్కృష్టకార్యమునకు ప్రేమికులు పూనుకొనవలెనని సూచించుచున్నాను. శ్రీమతి టి. కొండమ్మగారు ... యువతి ఆరోగ్యాశ్రమము ఉత్సాహముగా నడుపుచు మహిళాభ్యుదయమునకు సేవచేయుచున్నారు. వయోవృద్ధులు, అనుభవశాలులు, పరోపకారులు. శ్రీమతి నడింపల్లి సుందరమ్మగారు ఆంధ్రసోదరీ సమాజస్థాపకులు బాలికా పాఠశాల ... గౌరవకార్యదర్శిగా పనిచేయుచున్నారు. ఆంధ్రమహిళాసభల కార్యమును నిర్వహించుచున్నారు. ఇట్టివారు హైదరాబాదులో మిక్కిలి అవసరముగానున్న యీ కార్యమును పూనుకొనుట సర్వవిధముల సమంజసము. స్త్రీలే ముందుకు వచ్చి ఆవసరములను గుర్తించుట ఉచితము. ఇట్టి బాలికల వసతిగృహమును సత్వరము స్థాపించి ... నడుపుదురుగాక! ఉన్నతవిద్యనభ్యసించు బాలికలు ... ఉపయోగించుకొందురుగాక!! ఆంధ్రనాయకులు తమ ... ధనసహాయము చేయుదురుగాక!!!

ఇట్లు

... నరసింహులు.

సంపాదకీయ సూచన

(యీ యుపపత్రిక యందు చర్చింపబడుచున్నంత ప్రాముఖ్యతయు స్థానముగాని యితర ... లేదు. ముఖ్యముగా నిజాంరాష్ట్రములో కొన్ని విషయములు ... గౌరవించవలసిన ... దేశమునకు ... రాష్ట్రములో ... ప్రాముఖ్యతయున్నది. ... తెలంగాణ ... తెలంగాణా! స్వాగతము. ... సుస్వాగతము. ... పుస్తకము ... కడిగెద.)

ఇట్లు

"కుంటముక్కల—"

తెలంగాణా వార్తలు

హనుమకొండ

(స్వ వి)

పండరిభజన

ఒగరు స్థలంలోని సూబాకు ప్రధాన గు హనుమకొండలో యిదివరకున్ని భక్తసమాజము మంచి శ్రద్ధతో పనిజేయుచుండెను. అయితే యిటీవల హనుమకొండ లష్కరు బాజారు మొదలగుచోట్ల శైవ్య ప్రముఖులు పాండురంగభక్త సమాజము స్థాపించి ఈ పండరి భజనకు గోరంట్ల విశ్వనాథంగారిని వినియమించుటచే కార్యక్రమము కొంత ఉత్సాహముతో నడుపబడెను. వీరు స్థానిక ప్రసిద్ధ సాహుకార్లలో నొకరు. ఉపాధ్యక్షుడు పులపెల్లి హనుమయ్యగారు ఇట్లుయింకను తదితరులు కలరు. ధర్మశాల అసంపూర్ణముగా యున్నది. ఉదయమున యీ ఆలయములోని ధర్మశాలపైకప్పు అసంపూర్ణముగానుండ దానిని ఈ తేచా ల చేయవచ్చి భజన ప్రారంభిప ఎత్తుకోగనే మొత్తుకోల్లు ఆరంభమై గాలిమమారయపీచుచుండ చాపలు పైకప్పవేసిన వాలుగైదు రేకులు గాలికిలేచి క్రింద దుస్తేమాయనితోచెను.

గ్రంథాలయము

ఇచ్చట రాజరాజ నరేంద్ర గ్రంథాలయము బాగుగా నడుపబడుచున్నది. రెండు పత్రికలు కమండలము గలవు వీరికృషివలన చుట్టుపట్ల లోనుండే ప్రాచీనశాసనపుశిలలు చెడిపోకుండ గ్రంథాలయావరణములో జేర్చిరి. గ్రంథాలయానికిచుట్టు ప్రాకారానికై వాటకాలు రచించినవారికి రంగమునందు ప్రదర్శించి వారికి మ కృపూర్వకముగా వందనములు. ఇంకాకు ప్రాకారముయొక్క పనిమొదలుగాకుండుటచే శిలలుగూడ అంతమందిమ వివి ఎత్తుక లువచ్చుచుండును. భ్యుల సంఖ్య బాగుగానుండును. గ్రంథాలయము మొలము ప్రజయుదముగా నిర్వాహ పడుచున్నది.

నీటిగొట్టములు

విద్యుద్దీపముల వ్యవస్థపూర్తియై చిరకాలలోపము తొలంగి పబడెను. నీటిగొట్టముల వ్యవస్థయు నారంభమై పనిమొదలయినది. గొట్టములు వినిగిస్థలములందు వేయుచున్నవి. ఈ కార్యము త్వరలో పూర్తియగునని యాశయము.

ఉస్మానియా గ్రంథాలయాభివృద్ధి

(స్వ వి.)

నిజామాబాదు ౬—౫—౩౭—

స్థగ్రంథాలయము శ్రీ శ్రీ దొమకొండ సంస్థానాధీశ్వరులయొక్కయు తదితర ఆంధ్రప్రముఖులయొక్కయు ధన సహాయమువల్ల గ్రంథాలయము స్థాపించి ప్రభుత్వమువారిచే సహాయమును పొందుచున్నదనియు వృద్ధి యింగ్లీషు మహారాష్ట్రీ గుజరాతీ పత్రికలను చేర్చియున్నారనియు నిజామాబాదు సంపూర్ణ తెలంగాణా జిల్లాయైయుండి గ్రంథాలయమునకు ఒక గోలకొండపత్రిక మాత్రమే తెప్పించి ఆంధ్రులకు ఒకస్థానమిచ్చియున్నారనియు ఆ ప్రభాషాపత్రికలను చేర్చవలెననియు గోలకొండపత్రికాముఖమున బహిరంగవిజ్ఞప్తిద్వారా వెల్లడించియుంటిమి. ఇప్పుడీ గ్రంథాలయమును రవీంద్రకవీంద్రాది మొదలగు సుప్రసిద్ధుల చేరచియుంచి. గతే గ్రంథములు చేర్చబడినవి. భారతి, చిత్రమాసపత్రికను తెప్పించుచున్నారు. గ్రంథాలయకార్యదర్శిగారితో ముచ్చటించగా అన్ని భాషాపత్రికలను చేర్చుటయే మాయుద్దేశమనియు తెలుగుదినపత్రికనుకూడ త్వరలో తెప్పించెదమనియు తెలుగుభాషపై మాకభిమానముగలదనియు నుడివియున్నారు. వీరియభిప్రాయము త్వరలో కార్యరూపము దాల్చగలదని యాశించుచున్నాము.

హరిజనసమస్య

వివిధప్రదేశముల దు ఈసమస్య ప్రాముఖ్యత వహించినది కొంతప్రచారముజరిగి ఆ వ్యక్తులతో లను చున్నది. ఇచ్చటమాత్రము ఆ వ్యక్తుల చరిత్రయథావిధిగానే యున్నది. వీరిగూడెము కు బోయిమాడ పారిశుద్ధ్య విషయమునను మరికొన్నివిషయములందు వీరు కొంత జాగ్రత్తవహించుచున్నారనివినవచ్చెను.

మాధ్యమిక పాఠశాల వార్షిక సమావేశము

[విలేఖరి]

బారంపాడు ౧౦—౫—౩౭

ఈపాఠశాలలో పాలుపరి పరీక్షలు ముగిసినందున తత్ఫలితములగురించియు విద్యాభివృద్ధినిగురించియు పౌరులకు నివేదింపదలచియు ప్రథమ ద్వితీయశ్రేణులందు ఉత్తీర్ణులైనవారికి బహుమానములొసంగదలచియు ప్రధానోపాధ్యాయులవారు ౩౦—౪—౩౭ తారీఖు సాయంకాలము పాఠశాలావరణమున మహాసమావేశము నొకదానిని జరుపదలచిరి. సంస్థాన కచ్చేరీలను తనిఖీ చేయుటకై విచ్చేసిన కోర్టుఆఫ్ వార్డ్సు నాజంగారు అధ్యక్షులుగానుండిరి. గౌరవార్థము బ్యాండు వాయింపబడెను. సమావేశమునకు అధికారులు గ్రామప్రముఖులు పలువురు విచ్చేసిరి. దైవప్రార్థన రాజభక్తిగీతములు బాలురచే పాడింపబడెను. పిమ్మట పాఠశాలాభివృద్ధిని గురించి రిపోర్టు చదువబడెను. శ్రీ బాల్యాం మునిసిఫ్ గారు ఉపాధ్యాయులకృషిని ప్రశంసించుచు పాఠశాల పరిస్థితులనుగురించియు మాధ్యమిక పాఠశాలగా మార్చవలసిన యావశ్యకతనుగురించియు ఉపన్యసించిరి. శ్రీరత్నంగారు [స్థానవిద్యాశాఖ నాజము] విద్యాప్రయోజనములగురించియు ఉపాధ్యాయులవిధులు తల్లిదండ్రుల కర్తవ్యము గురించియు ప్రభుత్వమువారు విద్యావ్యాపకమున కొనరించుచున్న సులభములగురించియు ఉపన్యసించిరి. సంచికకు ఇంద్రకంటి కోటేశ్వరశర్మగారు శ్రీనివాస ప్రభువర్యులను కీర్తించుచు పద్యములు చదివిరి. పిమ్మట పరీక్షోత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులొసంగబడెను. కార్యదర్శులకు తమసంతోషము తెలిపిరి. ఈపాఠశాలను మాధ్యమిక పాఠశాలగా మార్చుటకు వలసిన ప్రయత్నములుచేయుదురని ఇది ఆవశ్యకమనియు నుడివిరి. ప్రతిసంవత్సరము పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ప్రోత్సాహకములు ఒసంగెదమని కృతజ్ఞతాభివందనములతో సభముగిసెను. బాలురకు మిఠాయిపంచిపెట్టబడెను. పెద్దలకు ఉపాహారములొసంగబడెను. అధ్యక్షులు ఈపాఠశాల బాలురకు మిఠాయి నిమిత్తము రు—౧౦లు విరాళమొసంగిరి.

కోర్టుఆఫ్ వార్డ్సు నాజంగారి రాకగమనము

వీరు సంస్థాననాజంగారు ఈ జనవరితో ఇక్కడికివిచ్చేసి సంస్థాన తహసీలు బజారు ఆస్పత్రి చేయుకొని తిక్కన కచ్చేరీలను స్కూలను పరిశీలనచేసి పోలీసు కచేరీను పరీక్షించి వెల్లిపాక చెరువును చూచి వాల్యం మకాంవైపుకి అక్కడదెరువులను చూచి ప్రజాసౌకర్యమునకును వ్యవసాయాభివృద్ధికిని అవసరమగు పలుహాలనొసంగి స్వస్థానమునకు వెలివట్లు తెలియుచున్నది. వీరు మరల త్వరలో వచ్చునని కచ్చేరీలను నూతనకట్టడములు మరమ్మతులు జరిగించబడునని తెలియుచున్నది.

విచిత్రబాలుడు

జగత్యాల్: ౮-౫-౩౭:-

ఈ గ్రామములో ఒక వైశ్యస్త్రీ ౧౫-౪-౩౭ తేదీన ప్రసవించి ఒక విచిత్రశిశువును కనెను. ఆశిశువునకు అన్ని అవయవములున్నవి కాని గుదస్థానమే లేదు. గవర్నమెంటు డాక్టర్ పరీక్ష కూడ జరిగినది కాని ఫలితము శూన్యము. అట్టి పంటివాడు ఎనిమిదిదినములు జీవించి మరణించినాడు- జీవితకాలములో పాలుత్రాగుచునే యుండి మూత్రవిసర్జనము చేయుచుండెను- గుదస్థానము లేకపోవుటచే మలవిసర్జనము మాత్రము బొత్తిగా లేకుండెను-

మహిళాసమాజ సమావేశము

(ఒక విలేఖరి)

బొమ్మెరపల్లి ఎస్. ఖుర్దాదు

మహబూబునగర్ జిల్లా పర్గితాలూకాలోని బొమ్మెరపల్లి. మక్తాగ్రామమున శ్రీమతి కే. సుశీలాదేవిగారిమందిరమున చైత్ర౬॥ ౪ గురువారము సాయంత్రము ౫-౩౦ లకు శ్రీమతి కె. సుశీలాదేవిగారి అధ్యక్షత క్రింద రెండవసమావేశము జరిగెను ౧౨౫ మంది స్త్రీలు స్వగ్రామపరగ్రామములవారు వచ్చియుండిరి-

కే- సుశీలాదేవిగారు విద్యావశ్యకతనుగురించియు, అస్పృశ్యతానివారణావశ్యకతను గురించియు, మూఢవిశ్వాసములను పోద్రోలవలసిన అవసరమునుగురించియు దీర్ఘముగ ఉపన్యసించిరి-

తరువాత కార్యదర్శినియగు శ్రీమతి వెంకటసరోజినిదేవిగారు తిరుపాటుగల స్త్రీలవిషయములు తెలుపుచు వనితలు పనులులేనిసమయమందు గ్రంథకాలక్షేపమందో, దేశచింతనయందో బాలబాలికలకు మంచిమాటలు నేర్పుటయందో, కాలముగడపవలయుననియు, ఇట్లు వసతులులేనివారు వార్తాపత్రికలతెప్పించి ఆర్థిక, రాజకీయ, శాస్త్ర వర్ణనలు, విమర్శనములు, పరిశోధనలు, మత, సాంఘిక, నైతిక, పారిశ్రామిక ఆదివిషయములు చూచుచుండవలయుననియు చెప్పిరి- మంగళహారతులచే, సభ ముగిసెను-

ఆంధ్రోద్యమ ప్రచారము

[సాయుసంఘ పక్షమున]

నిజామాబాదు జిల్లా

రైతులు

ఈపల్లెమున, విద్యుద్దీపము, నల్లాలు మొదలగువాని సౌకర్యము రైతుసోదరులు తెలిసినుల నెల వాంఛుచున్నట్లు గాన్పించలేదు- ఇందుకు కారణము వారిదరిద్రస్థితియేయని కనపడుచున్నది-

వెటిచాకిరి

ఇచటిహరిజనులకు ఈబాధయింకను తప్పలేదని తెలిసినది- ఎవరైనపుణ్యాత్ములు వాల్లుపై దలిచ్చి చాకిరిచేయించుకొనుదురట- అనేకులు వెట్టిచేయించుకొనెదరట- పాపము వీరికష్టము లెన్నటికీ దేవునికే తెలియవలెనన్నది-

ప్రతాపరుద్ర గ్రంథాలయము

దాదాపు ౩౦౦ గ్రంథములుగలవు- ౭-౮ పత్రికలువచ్చుచున్నవి- గ్రంథాలయము స్థితి ఏంతెము బాగానేయున్నది-

ప్రబోధము

రాజభక్తి, ఐకమత్యము, మద్యపాన నిరసనము, జీవకారుణ్యము, ఆరోగ్యము, మొదలగు విషయములనుగురించి యుక్తికీ దీపముద్వారా బోధించనయినది-

నైజాం ఆయుర్వేద సదరుదవాఖానా ఉపసంఘము

నేటిదినము మధ్యాహ్నము ౧ గంటకు శ్రీమాన్ జమ్మనపురుమయ్యగారి ఇంటిలో హైదరాబాదు నైజాం ఆయుర్వేద సదర్ దవాఖానా సహాయచికిత్సకులు శతావధాని ఆయుర్వేదాచార్య శ్రీమాన్ వెంకటరామానుజాచార్యస్వామిగారి సమక్షమున సంఘసభ్యులందరు సమావేశమై సంస్థాభివృద్ధికొరకుగా, ధర్మచికిత్స చేయుటకై ఒకఇల్లు ఏర్పాటు చేయవలయుననియు, అయింటికి అద్దె మొదలగువ ఖర్చు కావలసిన ద్రవ్యమెట్లు సమకూర్చవలయుననియు విచారణచేయుచుండగా అహూతులలో ౭ కొమ మహబూబునగరు కాపురస్థులగు శ్రీమాన్ జమ్మనపురుమయ్యగారి. పరుమయ్యగారు రెండులోతులను, పైభాగమున నొక బంగ్లాగలదియును తమస్వంతభవనము కార్యాలయమునకు కిరాయిలేకుండ రెండుసంవత్సరములకు సంఘమునకు ధర్మార్థముగా నొసంగిరి-

శ్రీ హంపీ విరూపాక్షస్వామి

(శ్రీశ్రీశ్రీ జగద్గురుశంకరాచార్యహంపీవిరూపాక్షస్వాములవారు బెలగంపురియందు విజయయాత్రగావించి జులాయి సంస్థానము. కొండప్రముఖులచే యాహ్వానింపబడి శ్రీరాజధానిలో శ్రీశ్రీమహారాణిగారిచే ఒసగబడిన శిష్యలకు గజాదివాహనోత్సవ సేవాసపర్యలను స్వీకరించి శ్రీశ్రీశ్రీమహారాణిగారిచే ఒసగబడిన శిష్యలకు ... యాత్రలొనర్చిరి. అచ్చటనుండి తెలంగాణ వారములకరిగి అమరచింతసంస్థానాధీశ్వరులచే నాహ్వానింపబడి శ్రీరాజధాని యందలి ఆలయమునకు విజయముచేసియున్నారు. ఇచ్చటనుండి గోపాలపేటసంస్థానమునకు ప్రవేశించగలరు

ఇల్లెందులపాడు

ఇల్లెందులపాడు.

మా గ్రామవాస్తవ్యులగు బ్ర. శ్రీ ... నారాయణరావుగారి వివాహ సందర్భమున పండితశ్రీ ... మునిన్న జరిగిన దినమునకు ... శ్రీ గొట్టుముక్కల సుబ్బారావు ప్రభృతులు ... గురించి కొన్ని పద్యములు చెప్పిరి.

కలరా కలరా

భయమువలదు ...

కలరాకు సర్వోత్తమౌషధము

విక్టర్ డ్రాప్సు మాత్రమే కాపాడగలదు.

గ్రామముల ... కలరా వ్యాపించిన ... మొదలగు జబ్బులకు ... కలరా విక్టర్ డ్రాప్సు ... ఉపయోగించి ... కలరా వ్యాధులను ... విక్టర్ డ్రాప్సు ప్రశంసించిన ... మరియు అన్ని వయసులవారికి నిర్భయముగా వాడవచ్చును.

హోల్ సేల్ ఏజంట్లు: ఫిష్ట్ర అండు కో

హైదరాబాదు ...

... వారి, ఫిష్ట్ర అండు కో

సుల్తాను బజారు.



గోలకొండ పత్రిక
ఈశ్వర నామ సంవత్సర వైశాఖ శు॥ 3
గురువారము

జార్జి సార్వభౌముని పట్టాభిషేకము

నిన్నటిరోజు మహోత్సాహముతో బ్రిటిషుసార్వభౌముని పట్టాభిషేక మహోత్సవములు ప్రారంభమైనవి. భారతదేశమందు ప్రాచీన హిందూరాజులయొక్కయు, మొగలాయిచక్రవర్తుల యొక్కయు పట్టాభిషేకములకు వలెనే ఈపట్టాభిషేకమునకును మంత్ర తంత్ర కలాపము సమృద్ధిగగలదు. ఇదంతయు జరుగుచుండ లండను నగరమున బ్రిటిషుప్రజలేగాక ఖండఖండాంతరములందు ఉన్న బ్రిటిషుసామంత రాజ్యముల ప్రతినిధులుగపోయిన పౌరులును అనుభవించుచున్న కలకలయుతమైనసంబరమునకు మేరలేకున్నది. రాజశబ్దమునినంతనే మండిపడు ప్రజాప్రభుత్వము వ్యాపించియున్న ఆధునికయుగమున ఇంకను ప్రాచీన రాజధర్మ చిహ్నములు, సంప్రదాయములు, ఆచారములు నిలచియుండుట బ్రిటిషురాజ్య చరిత్రయొక్క విశేషము. ఇంతవరకు అనేకకష్టములమధ్యనైతము ఇంతపెద్ద బ్రిటిషుసామ్రాజ్యముయొక్క ఐక్యతను కాపాడుచుండుటకు ఈతంత్రములుకూడ కొంతవరకు ఉపయోగించియుండవలెను.

ఇప్పుడు సార్వభౌములగు ఆరవజార్జిగారితో ప్రజాసామాన్యముతో ఐక్యమునందగల రాజులవరుస ప్రారంభమైనదనవచ్చును. లేక ఎడ్వర్డుగారు కూడ అట్టివారేగాని వారుసింహాసనమెక్కి విశేషకాలము నిలచియుండనందున. ఇప్పుడది లెక్కబెట్టవలసిన పనిలేదు. ఈ ఆరవజార్జిగారు ఒకప్పుడు "ప్రజలు అనుమతించుచో తానును సామాన్యప్రజలలో నొకడనే" అనియుండిరి. వీరికి ఆడంబరములు, ఆటోపములు ఆకర్షణీయములు. ఎలిజబెత్ చక్రవర్తినిగారు అసలు జన్మించినదే సామాన్యుల కుటుంబమున. ఆమెగారు గృహకృత్యముల నిర్వహణలో చాలశ్రద్ధగలది. ఇట్టి మంచిగుణములుగల దంపతుల పట్టాభిషేకసమయమందు వారి దేశీయులేగాక ఇతరులు మాత్రమేల సంతోషించకుందురు?

ఈపట్టాభిషేక సందర్భమున సిమ్లానుండి వైస్రాయిగారు ప్రకటించిన "భారత దేశములో ఇప్పుడుమనకు క్రొత్తపరిపాలనా ప్రారంభమేగాక, మన చరిత్రలోకూడ క్రొత్తయుగము ప్రారంభమైనది." ఇదివరకెన్నడును గాంధిమహాత్ముని అనుమతితో రాజ్యాంగశాసనమును ఏమాత్రము అమలుపరచుటకు సంసిద్ధపడనికాంగ్రెసు తమఅసాధారణాధికారములను ప్రయోగించము అని గవర్నర్లు వాగ్దానమిచ్చిన చాలునను షరతుపై క్రొత్త రాజ్యాంగము నమలుపరచుటకు సిద్ధపడినది. అనగా కాంగ్రెసు గాంధిమహాత్ముని అనుమతితో అట్లు సిద్ధపడుటకు అవకాశముగల రాజ్యాంగమును భారతదేశమునకిచ్చుటతో ఆరవ జార్జిసార్వభౌముని పరిపాలన మారంభమైనది. ఈచిన్నబీజము వీరికాలమందే ఇంకను వృద్ధిజెంది భారతదేశపరిపాలనముఖ్యలక్షణము వెనజా మున్నగు డొమినియనులలో పరిపాలనయొక్కదశకు వచ్చుగాకయని భగవంతుని ప్రార్థించుచు, వైస్రాయిగారితో పాటు, మేము "నేడుమనమందరము భేదభావములను మఱచి హిజ్ మెజస్టీగారియెడ భక్తివిశ్వాసములను,విన్నవించుచు

"భగవంతుడు చక్రవర్తిని
కాపాడు గాక!"

అని మరి మరి ప్రార్థించుచున్నాము.

జిట్టఈదులు

గతసంచికలో చావావీరభద్రచౌదరిగారు ఒక చక్కని చిన్నవ్యాసము వ్రాసి పంపినారు. అది పాఠకులును, ప్రభుత్వమువారును, శాసన సభాసభ్యులును గమనింపదగినది.

తెలంగానాలోని భూములు చాలసారహీనమైనవి, భూములు విశేషముగా చెలకలు, ఇసుకఎడారులు. వాగులు పర్రెలలో వంపులుమిట్టలతో గుండ్లు రప్పలతో నిండినట్టివి. కొన్ని భూములలో అద్దెడు వేసిన గిద్దెడుపండుట విచిత్రముగాదు. రైతులకు బావులమోటలుకొట్టిఉన్న ఆకొద్దిఎరువును వరిమళ్లకు మోసికొనుటలో సరిపోవును. ఇక ఈ ఖుషీ లను విచారించుటకవకాశమెక్కడిది?

పరిస్థితులిట్లుండ, పైగా ఆబ్కారీవారి నుండి కొన్ని యిబ్బందులు కలుగుచున్నవి. ప్రభుత్వమువారు ఆబ్కారీ వృక్షములను అనగా ఈతచెట్లు, తాటిచెట్లు అభివృద్ధిపరచి సర్కారీ ఆదాయములో హెచ్చుచేయ పట్టుదల సహజమే. కాని రైతులకు ఇబ్బందులుకలుగకుండా తమ ఆదాయముకూడ చాల నష్టముకాకుండచూచుకొనుట ఉభయానుకూలముగా నుండును. రైతులకుతమ భూములలోని వృక్షములపై అనేకసందర్భములలో హక్కులులేవు. ఇట్లుహక్కులులేకపోగా అట్టిచెట్లను - ముఖ్యముగా ఆబ్కారీచెట్లను- కొట్టుటకు హక్కులేదు. ఈ ఈతతాటిచెట్లు మొలవబట్టెనా విపరీతముగా వృద్ధిపొందును. చేనంతయు మొలకలతో నిండును. మొలకలు పెళ్ళైనా వాటినిపెకిలి వేయుటకు రైతులకు హక్కులేదు. సర్కారువారి అనుమతిలేకతీసిరా వారిపై నేరారోపణములు, జుర్మానాలు నానాకష్టలు మోపబడును. సెలవునకు ప్రయత్నముచేసిరా మా విలేఖరివ్రాసినట్లు ఇబ్బందులుకలుగును.

ఈ మొలకలవలన విలేఖరి వ్రాసినట్లు సర్కారువారికి లాభము లేదు. రైతుకు లాభము లేకపోగా నష్టము హెంగు- వ్యవసాయకులు ఎండకాలము "చెట్టుగొట్టుట"యనుపనిని చేయుదురు. అనగా రేగి, తుమ్మ, అలుముయున్నగు నష్టదాయకమగు చెట్లు పెరిగినవాటిని కొట్టివేయుచుందురు. అట్లు కొట్టివేయకుండిన అవే ప్రాధాన్యము వహించివంటలుపండవు పంటలు చెట్లనీడలలోకూడ పండవు. చెట్లనీడయెంతవరకు పారునో అంతఆవరణములో పంటలుపండకుండుట సర్వత్ర వ్యవసాయకులు ఎరిగినవిషయమే కావున ఈ జిట్టఈదులవలన రైతుకుచాలనష్టము.

ఒకవేళ ఆబ్కారీవారికి ఆబ్కారీ చెట్ల వృద్ధి అవసరముండిన మేము మంచిమార్గములు చూపింతుము. ఈతచెట్లకు తాటిచెట్లకు నీళ్లవసరములేదు, ఎరువవసరములేదు, మంచిభూములు అవసరములేదు, ఎట్టిచోట్లనైనను పెరుగును. అందుచేత ఆబ్కారీవారు ఎన్నియో వ్యర్థముగానుండు స్థలములలో వీటిని పెంచుట కవకాశమున్నది. మనరాష్ట్రములోని రైల్వేన్ను రైలుదారులు,దారులకిరుప్రక్కలనున్న భూములు మనప్రభుత్వమువారివే. దారికిరుప్రక్కల వదలినభూమి ఎన్నియోవేల ఎకరములభూమి నైశాల్యమును ఆక్రమించుకొన్నవి. ఈ భూములలోచెట్లను వేయించవచ్చును ప్రతిస్టేషనువద్దను, స్టేషనుమాస్టర్లున్నగు సర్కారీనౌకర్ల యిండ్లచుట్టును వేయించవచ్చును, నదీతీరములందును, వాగుల తీరములందును. బంజర్లలోను వేయించవచ్చును. మన రాష్ట్రములో రోడ్లు కొన్నివేలమైళ్ళున్నవి. ఆరోడ్ల కిరుప్రక్కలను కొంతభూమిని రోడ్లలో చేర్చినారు. ఆయిరుప్రక్కలను వరుసగా చెట్లువేయించిన యెన్నియో లక్షలు పెరుగును. ఇన్ని అవకాశములను మానుకొని గోచిపాతలరైతుల దినగండములలో నీ ఆబ్కారీగండములను మోపుటసరిగాదు. రైతులకుకల్లుమీద ప్రీతియేకాని చెట్లమీద మాత్రము లేదు. ప్రభుత్వమువారు ఈ చెట్లవిషయమున చేసినపూర్వకాలముశాసనములో మార్పులుచేసి రైతులకు కలుగుచుండు ఈ యిబ్బందులను తొలగింతురని కోరుచున్నాము.

రాళ్లవాన

రాళ్ళవాన (అనగా వడగండ్లవాన) రెండు వారములక్రిందట ఇంచుమించు రాష్ట్రమంతటను పడి, పరిపక్వమై కోతకుసిద్ధమైయుండినట్టి వరిపంటలనుపూర్తిగా నాశనముచేసిన వార్తలు ఈ రెండుమూడు వారములనుండి వచ్చుచున్నవి. మరియు వడగండ్లుపడని తావులందును వర్షాధిక్యముచేత పంటలు చెడిపోయిన వార్తలును వచ్చినవి. ఈ కారణముచేత రైతులయిబ్బందులువిశేషమైనవి. చేసిన శ్రమయంతయు వ్యర్థమయ్యెను. విత్తనములునాగులకులేక దుబారావడ్డీలకో తెచ్చుకొని దేనచ్చుకొనుటకుదిక్కులేనట్లున్నది. ఇట్టిస్థితిలో రైతులుపన్నులనుగూడ నిచ్చుకొనజాలని స్థితిలోనున్నారనుట సందేహము లేదు.

దయాయుక్తమైన ప్రభుత్వముసహితము ఈ విషయమున శ్రద్ధగైకొనుచున్నదని వినుచున్నాము. తాలూకాలలో తహసీల్దారులు ఏ ఏ గ్రామములలో ఇట్టినష్టమయినదో విచారించుచున్నారనివినుచున్నాము. పన్నులలో తగునట్టి మాఫీలిచ్చిన ప్రభుత్వమునకు నష్టమనుట నిజము. ప్రభుత్వమువారును ప్రజలనుండి వేరుకారు. ప్రభుత్వము సంపాదించునదంతయు ప్రజలపై మరలఖర్చుపెట్టుటకే. అందుచేతనే యిట్టిసమయములో ప్రభుత్వమువారు నిజముగానష్టమయిన తావులందు రైతులకు సహాయము చేయవలసియుండును.

ఆంధ్రమహాసభా స్థాయిసంఘమువారును తమసమావేశములో నొకతీర్మానమును ప్రభుత్వమువారి కంపుకొనిన వార్తవేరుచో ప్రకటించినాము. మనసర్కారువారీ విషయమున బీదరైతులయెడ ఎప్పటివలెనే కనికరింతురని నమ్ముచున్నాము.

"కాపుబిడ్డ"

శ్రీయుత గంగులశాయిరెడ్డిగారు తాము రచియించిన "కాపుబిడ్డ" యను గ్రంథముయొక్క ప్రతిని దయతో పాకొపంగిరి. నేను దానిని సంపూర్ణముగా చదివిచూచితిని. అదిపద్యకావ్యమయినను సులభమయినభాషలో కర్షకునియొక్క జీవితము ఛాయాపటముగా నుండునట్లువ్రాయబడియున్నది. గ్రంథకర్త కర్షకానుభవము విశాలముగా గలవారని ఈరచనవల్ల తెలియుచున్నది. ప్రతిక నికిని తెలియదగిన ప్రత్యేకలక్షణములు అందులోగానవచ్చుచున్నవి. నాకు కవిత్వవిషయము ఎక్కువ తెలియకున్నను నా పరమమిత్రులగు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి. ఏ., బి.ఎల్. గారు దీనికి పీఠిక వ్రాసి మంచిఅభిప్రాయమును కనుపరచినందున, ఇందలికవిత్వము బాగగనున్నదని వేరుగా నేను చెప్ప నవసరము లేదు. ఈ గ్రంథము ప్రతికర్షకుడు, కర్షకుల సమాచారము లు తెలిసియుండవలసినవారందరును తప్పక చదువతగినది. ప్రస్తుతకాలమునప్రపంచపరిస్థితులు కేవలముకర్షకుల బాగోగులపయి ఆధారపడియున్నవి. ప్రతిమనుష్యయందును కర్షకులజీవితమే అగ్రస్థానమును వహించుచున్నది. ఈ దృష్టితో ఇది ప్రతివ్యక్తి తప్పక చదువతగిన గ్రంథమని చెప్పగలను. ఇట్టి ఉపయోగకరమయిన పుస్తకమును వ్రాసినందుకు నేను గ్రంథకర్తలగు శ్రీయుత గంగులశాయిరెడ్డిగారిని మనఃపూర్వకముగా అభినందించుచున్నాను.

"శ్రీనిసదనము"
ఫీల్ ఖానా,
హైదరాబాదు(దక్షిణ),
౧-౫-౧౯౩౭

వేంకటరంగారెడ్డి
హైకోర్టువకీలు,
ఎం. ఎల్. సి.
ఆంధ్రమహాసభాధ్యక్షుడు

ప్రభుత్వసహాయము

ఆల్ ఇండియా హిందుక్వార్టరుగరల్ గైడు అసోసియేషన్ వారికి శ్రీప్రభువు గారి ఫర్మాను ప్రకారము ౩౦౦౦ రూపాయీలు వార్షికసహాయరూపకముగా అనుగ్రహించిరి

భృతులు

కీ. శే. సయ్యదుఅబ్దుల్ హఫీజు గారిభార్య కు రు ౨౫ లు. కీ. శే. ఖాజీఅహమదుగారి కుమారుడు అకీలున్నాహుసేనికి రు ౨౫ లు మరియు కీ. శే. సయ్యదు మహబూబ్ అహమదు గారిభార్య హుసేనిబేగంగారికి ౧౦ రూపాయీలు నెలకు అజమాయిషీమిచ్చుటకు ఫర్మాను గావించిరి.

హైదరాబాదు మునిసిపల్ కాన్ఫరెన్సు

ఉస్మానియా పౌరసంఘము హైదరాబాదు యొక్క మొదటిమహాసభ గతబుధవారము ఉదయము ౯౹ గంటలనుండి సిటీకాలేజిలో నవాబ్ మెహిదియార్ జంగ్ గారి అధ్యక్షతన జరిగెను. రాజాబహదర్ వెంకటరామారెడ్డి, పి.బి. జోషి, గుండేరావు, మాడపాటిహనుమంతరావు, కొండా వెంకటరంగారెడ్డి. కార్పొరేషను ఉపాధ్యక్షులగు రాయె మణిమోహన్ లాలు మున్నగుపెద్దలు వచ్చియుండిరి. ఆహ్వానసంఘాధ్యక్షులగు ప్రేమలాల్జీగారు స్వాగతోపన్యాసమొసగుచు స్థానికస్వపరిపాలన విషయములో హైదరాబాదు కార్పొరేషనులో ఎన్నికలపద్ధతిపెట్టుటద్వారా ప్రభుత్వమువారొసగిన హక్కులను ప్రజలు సరిగావినియోగించుకొనిరనిరి. కాని బొంబాయి, మదరాసు, కలకత్తా కార్పొరేషనులను చూచిన హైదరాబాదీయులు సిగ్గుపడవలసియుండుననుచు, ఇక్కడనిర్బంధప్రారంభవిద్య, శిశువైద్యశాల, ప్రసూతిశాల వినోదస్థలములు, మాతృభాషలలో గ్రంథాలయములు మున్నగు ఇంకెన్నియో పౌరులఅవసరములు పరిపూర్తిచేయబడవలసి యున్నవనిరి పరిశుభ్రమైన పాలులభించుయత్నము చేయవలెననిరి. వార్డులవిభజనలో కొన్ని చాలతక్కువ జనసంఖ్యగలవిగను, కొన్నిచాల ఎక్కువజనసంఖ్యగలవిగను నున్నవి. అసలే ఇతరనగరములలోకంటె వార్డులు తక్కువగనుండ, ఈవిభజనలో జరిగిన అన్యాయము తొలగించవలెననిరి

మెహిదియార్జంగుగారు ఉపన్యసించుచు అధికారులను అధ్యక్షులనుగ పిలుచుటకై యికయత్నింపవలదని సూచించిరి. హైద్రాబాదు కార్పొరేషనుపై ప్రభుత్వమువారుంచిన భారముపరిగా నిర్వహింపబడినదిగాన నిజాంరాష్ట్రప్రజలు స్థానికస్వపరిపాలనా వ్యాప్తికర్హులైనారనిరి. వార్డులవిభజనలోగల అన్యాయమును అంగీకరించిరి ఉస్మానియా మునిసిపల్ పార్టీజాతిమతభేదములులేకుండ పనిచేయుచో ముందు ఆపార్టీకి మంచికాలముగలదనిరి హైద్రాబాదు కార్పొరేషను మున్ముందు ప్రభుత్వసహాయముపై ఆధారపడక స్వతంత్రముగానుండుటకు యత్నించవలెననిరి. ముందుకు కార్పొరేషను కమిషనరుకు ఒక హైదరాబాదు సివిలుసర్వెంటు వంపబడుననిరి. ఇప్పుడు హైదరాబాదునగరమునకు మంచినీరు తక్కువగుట యేర్పడుటచే గండిపేటచెరువువలెగాక మీర్ఆలం చెరువు నీరుకూడ ఉపయోగించవలసి వచ్చుచున్నదనియు జనులుఎట్టి వ్యథావ్యయములేక ఉపయోగించుకొనుచో ఒక్క గండిపేటనీరే చాలుననియు, అట్టివ్యథావ్యయము నాపుటకిపుడు మీటర్లపద్ధతి ప్రవేశపెట్టబడినదనియు చెప్పిరి.

తర్వాత్ర ప్రభువుగారియెడ భక్తివిశ్వాసములు తెలుపుతీర్మాన మామోదించబడెను. ఉస్మానియా మునిసిపల్ పార్టీయొక్క వార్షికనివేదిక చదువబడిన తర్వాత మహాసభముగిసెను. అంతట కార్పొరేషనువారి ఆరోగ్యశాఖ, గృహపరిశ్రమశాఖ మున్నగుశాఖలప్రదర్శనములు జరిగెను.

ఉద్యోగవిషయములు

జనగామతాలూకా న్యాయాధికారియగు మౌల్వి మీర్ వాహెద్ హుసేన్ ఖాన్ గారు తీర్థయాత్రచేయుటకై కోరినమూడుమాసములసెలవును ౧౩౪౬ ఫ. ఖుర్దాదు ౧౬ వ తేదినుండి అంగీకరించుచు మూడునెలలజీతము మంజూరు చేయుచ్చిరి.

ఖమ్మం అటవీశాఖ డివిజన్ మదద్గారుఅగు శ్రీయుత నారాయణరావుగారు ౧౩౪౬ ఫ. తీరు ౧౫ వ తేదినుండి రెండు నెలలసెలవు కోరినందున అంగీకరించుచు వీరిస్థానములో నాయబుమదద్గారుఅగు మౌల్వీ గులాంఅహమదుగారిని నియమించిరి.

సహకారసంఘ తాత్కాలిక ఉపాధ్యక్షుడగు మౌల్వి కరీముల్లాఖాన్ గారిని ౧౩౪౬ ఫ. ఆర్ద్బెహష్తు ౨౦ వ తేదినుండి అర్థికమంత్రిగారి పర్సనల్ అసిస్టెంటుగా ఏర్పరచిరి.

ఖాళీగానున్న రెండు దువ్వంతాలూకాదార్ల మీద ఆబిదలీఖాన్ హెచ్.సి.యస్. గారిని ఔరంగాబాదు డివిజన్ పై మరియు మౌల్వి రిహామీనొద్దీన్ అహమదు హెచ్.సి.యస్.గారిని బీదు డివిజన్ పై నియమించిరి.

ఖాళీగానున్న తహశీల్దారుపదవిపై పి.వి. అనంతరెడ్డి బి.ఏ.,గారిని రు ౧౦౦-౧౫౦ల వేతనముపై నియమించిరి.

హెచ్చింపుట

శ్రీమతి మహాలక్ష్మిబాయిగారికి యిచ్చుచున్నవిద్యార్థివేతనకాలములో అభివృద్ధిచేసిరి.

ఉస్మానియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూటు వైస్ ప్రిన్సిపాల్ మిస్టర్ ప్రస్సన్ గారికి ఉద్యోగకాలములో ౧ సంవత్సరము పొడిగించిరి.

ఎల్. కోదండరామారావుగారు

నిజాంరాష్ట్రప్రజాసంఘమువారి పక్షమున ఎల్. కోదండరామారావుగారు రాష్ట్రసమస్యలను ఆవిష్కరించుచు బొంబాయి, మదరాసు, మరియు మైసూరురాష్ట్రములకు పంపబడిరి. వీరు వచ్చినతర్వాత స్థాయిసంఘమువారికి నివేదికపంపుదురు.

పట్టాభిషేకసంవత్సరమున బిరుదులు

చక్రవర్తిగారి పట్టాభిషేక మహోత్సవసందర్భమున ఈదిగువవారికి బిరుదులు ప్రసాదింపబడెను.

౧. తాత్కాలిక హైద్రాబాదు రెసిడెంటు మిస్టర్ సి. హెచ్. గిడ్నీ గారికి సి.ఎస్.ఐ. (కంపానియన్ అఫ్‌దిమోస్ట్ ఎక్సాల్టెడ్ ఆర్డరుఆఫ్ ది స్టార్ ఆఫ్ ఇండియా), ఘూమ్యాబాయి మరియు పోలీసుశాఖమంత్రియగు టి.జె. టాస్కర్ గారికి "సర్" అనుబిరుదమును ప్రసాదింపబడినది.

నిర్మాణములు

సూర్యాపేట— జనగామ రోడ్డుపందుగల కొల్లపల్లివాగుపై వంతెనకట్టించుటకై ౩౧౯౦౦ రూపాయిలు మరియు సిద్దిపేట—అక్కన్నపేట రోడ్డుపై వంతెనలు మొదలగునవి నిర్మించుటకై రు ౩౪౦౦౦ లు అనుమతించబడెను.

అప్పును మాఫీచేయుట

మిస్టర్ నార్మన్ హ్యాడ్లీ హైద్యవిద్యాభ్యాసమునకై ప్రభుత్వపక్షమున ఇవ్వబడిన అప్పును మాఫీచేసిరి.

వింతలు విశేషములు

భార్య నెలిచ్చినందని విడాకులు

తనభార్య తనకిష్ట అధిక ధైర్యం సంపన్నత్వం యున్నదనుకొనుచున్న ఒకవిచిత్రమైన కథ్యాను తనభార్యనువిడువజాలుచున్నాడు. ఆమె వేదాంతచర్చలలో నిమగ్నురాలైయుండుననియు అది నిత్యానులన్న ఆసక్తినిచ్చి అడుగుచున్నది, మారియొక ఫిర్యాదు తెలియజేసెను, మరియు తన జీవితమును తెచ్చిపెట్టినదట, తనకుమగ పాయ్యడుగా అతిడుసాద అమ్మనువిడువవలసినదని తెల్పెనట.

సముద్రపుటడుగు భూమిని కనుగొనుట

సముద్రపు అడుగుభాగములోవున్న వస్తువులు పరీక్షించుటకై ఒక పరికరమును ఒక శాస్త్రజ్ఞుడు కనుగొనెను. అది అట్లాంటిక్ మహాసముద్రములో ౧౦౦ అడుగులలోతు ప్రవేశించి వేలకొలది సంవత్సరముల పూర్వము మునిగిపోయిన భూమిని పరీక్షించి చూపుచున్నది. దీనివలన సముద్రపు అడుగుభాగమునున్న రాళ్ళరకములు వివిధరకముల మట్టి మొదలగునవి తెలుసుకొనవచ్చును.

గాజునుండి బట్ట తయారగుచున్నది

బ్రిటిషు వస్త్రపరిశ్రామికస్థానములో గాజునుండి వస్త్రములు, దుప్పట్లు, తెరలు, పరుపులు మొదలగువస్తువులు తయారుచేయబడుచున్నవి. వీనినకుట్టుటకుపయోగించు దారముకూడ గాజునుండియే తయారుకాబడుచున్నదట అది మామూలుదారముకన్న అధికబలముకలిగియున్నది. గాజునుండియే తయారుకాబడినవస్తువులు కొద్దిదినములలో బ్రిటిషుపరిశ్రామిక ప్రదర్శనములో ప్రదర్శించబడునని తెలియుచున్నది.

గాజునువారిగా మార్చి అందునుండి మామూలుగా దారముపోగులను నేయుదురు. అధికసన్నమగు గాజుతంతులు తయారుకాబడుచున్నవి. నిజమునకు సిల్కు, ఉన్ని వస్త్రములవలెనే గాజుతో చేయబడిన వస్త్రములుకూడ సుయోగ్యములుగానున్నవి. కాని అవి గాజుతో చేయబడినవని నిస్పష్టముగా తెలుసుకొనుటకు వీలగుచున్నది.

గాజునుండితయారుకాబడువస్తువులు మొదలగునవి మానవుల ఉపయోగమునకు కొంత ఉష్ణముతో సంబంధముకల బాయిలర్లు యింజనులు మొదలగు యంత్రములనుండి వేడిపోకుండ కాపాడుటకై ఉపయోగింపబడుచున్నవని ఒక కంపెనీయజమాని తెలిపెను—ఇట్టి విధానమువలన చాలలాభము కలుగునని చెప్పవచ్చును. బాయిలర్లు మొదలగుయంత్రములలోని ఉష్ణము ఈసాధనము లేనిపక్షమున మామూలుగా వ్యర్థమైపోవుచున్నదని యాతడు తెలిపెను—గాజులో వస్త్రములు తయారుచేయబడినప్పటికి ఇంకను అవి వస్త్రవస్తువులలో వ్యాప్తిగాయేర్పడలేదు.

ఎఱ్ఱచెవులు

రుమేనియాలో జేబుదొంగతనము చేసినట్లు పట్టబడినవారిచెవులకు ఎప్పటికిని వుండేటట్లు ఎఱ్ఱసిరాద్రావాయుదురు. జేబుదొంగలువిపరీతము గపెరుగుచున్నందున దీనిని రుమేనియా ప్రభుత్వము శాసించినది, ఈవిధమైనదొంగతనము త్వరలోతగ్గిపోవునని ప్రభుత్వసమ్మక ప్రవేశమువిధానమై నెలకొకసారి షైరీలు పోలీసువారివిచారించి, అవసరపడితే మరలనొకసారి రంగు వేయుకొనవలెనని, జేబుదొంగలకు ఆజ్ఞ యివ్వబడెను.

సార్వభౌముని పట్టాభిషేక మహోత్సవము

రవి అస్తమించని బ్రిటిషుసామ్రాజ్య సార్వభౌములగు ఆరవజార్జి చక్రవర్తియొక్క పట్టాభిషేకమహోత్సవము బ్రిటిషుసామ్రాజ్యముయొక్క ప్రధాననగరమగు లండనులో, నిన్న మహోత్సాహముతో జరిగెను. ఆపట్టణములో అసంఖ్యముగ జరుగుచున్న వేడుకలమంతయు మన హైదరాబాదునగరమున నిన్న సాయంకాలమునకే రేడియోలో వినుట కేర్పాటు చేయబడినది.

ఈపట్టాభిషేక మహోత్సవము బ్రిటిషు యిండియాలో అన్ని ముఖ్యపట్టణములయందును జరిపించుటకు జిల్లాఅధికారులు ముఖ్యముగవారు ప్రయత్నించియున్నారు. సికింద్రాబాదు కంటోన్మెంటులోకూడ రాజభక్తిపూరితులగు ప్రముఖులు మహోత్సవమును జరుపుటకు అన్నిఏర్పాటులుగావించిరి. మననిజాంరాష్ట్రమున నిన్నటిరోజు అన్ని ప్రభుత్వ కార్యాలయములకును సెలవియ్యబడినది.

ఈమహోత్సవమును లండనునగరమున జరుపుటకు నాలుగైదునెలలకు ముందునుండియే బ్రిటిషు ప్రభుత్వమువారిచే సన్నాహములు చేయబడుట ప్రారంభమయ్యెను. పోయిన నెలనుండి భారతదేశపత్రికలలో ఈపట్టాభిషేకపు సంబంధములైన వార్తలు ప్రాముఖ్యము నొందినవి. ఈపట్టాభిషేకోత్సవపు దృశ్యములన్నియు ఫిలింతీసి ప్రపంచమందలి దేశములలోను చూపుటకు సంకల్పించినారు. భారతదేశములో అన్నిప్రాంతములలోను చూపుటకు విమానము [illegible] పంపెదరట.

ఈపట్టాభిషేకమునకు భారతదేశమునుండి ప్రతినిధులుగా కొందరికిని కొన్నిపటాలములకును సంస్థానాధిపతులకును గొప్పగొప్ప ప్రభుత్వోద్యోగులకును, శాసనసభల అధ్యక్షులకును శాసనసభలో ముఖ్యమైన కక్షలనాయకులకును, ఇతరసామాన్య ప్రజా ప్రతినిధులనుటకు కొందరు రావుబహద్దరు మున్నగువారికిని ఆహ్వానము అంపబడినవి. అందులోకి శాసనసభలలో ప్రాముఖ్యముగల కాంగ్రెసు నాయకులు తప్ప తక్కినవారు [illegible] వెళ్లి [illegible] కొని [illegible] ఉన్న నేడప్పు మహోత్సవమునకు పోయినారు. నేపాలు మహారాజా, [illegible]పూరునవాబు, కాశ్మీరు మహారాజా, భోపాలునవాబు, భావల్పూరు నవాబు రాజపిప్పల మహారాజా, కూచిబిహారుమహారాజా టెహ్రిగాఢ్వాల్ మహారాజా, బరోడామహారాజా మున్నగుసంస్థానాధీశులును, హైదరాబాదు సంస్థానమునకై సర్ అక్బరు హైదరీగారును, సర్ తేజబహాదూరు సప్రూగారునూ ఆహ్వానింపబడిపోయినారు. వీరలు భారతప్రభుత్వముచే పంపబడినవారగుటచే వీరలకు లండనునగరమునను [illegible] బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులచే స్వాగత మొసంగబడెను, భారతీయప్రతినిధులకు ప్రత్యేకముగ కొన్ని డేరాలు ఏర్పాటుచేయబడినవి. అక్కడ [illegible] మాంసాహారులకు శాకాహారులకు వేర్వేరుగా ఏర్పాటుచేయబడెను. ఈడేరాలప్రక్కనే అస్పత్రులు హోటళ్లు ప్రకటనాకార్యాలయములుకూడ ఏర్పాటుచేయబడెను—ఇట్లే బ్రిటిషుసామ్రాజ్యమందలి కెనడా ఆస్ట్రేలియా, దక్షిణఆఫ్రికా డొమినియనులనుండి ఆయాప్రభుత్వములచే పంపబడినప్రతినిధులకుకూడ ప్రత్యేకమైనడిది ఏర్పాట్లు చేయబడెను. ఈప్రతినిధులందరకు నగరములో మూడు [illegible] అరిగించుచు ఇంద్రభోగముల గడపెదరు.

[illegible]

పట్టాభిషేకదినము ౧౨వ మే తేదీన పట్టు జరు[illegible] నాటినుండి [illegible] వెనుకవెనుక [illegible] ఆ [illegible] — కొని అసలు [illegible] కొన్ని [illegible] చేసిరి—వీరి [illegible] వచ్చిరి.

[illegible] రమేశాయు [illegible] నయము [illegible] నిర్మించబడెను.

మొసగబడెను. దీనిచేతను బ్రిటిషుసామ్రాజ్యమందలి సేనాపతులకందరికిని అధిపతియగుచున్నారు—ఈసవరి నొసగినందుకు గుర్తుగా సముచితమైన దుస్తులను బంగారుదండమును ఒసగబడెను—

లండనునగరమంతయు రాజవీధులలో రంగులతోరణములు ఎగురుచు, నీలిరంగు గుడ్డలు స్తంభములలోనుండి మోకాలివరకు అడ్డముగానుండ చక్కగాకట్టబడినవి—ప్రతినిధుల రాజభటులకు అడ్డముగాకట్టబడెను—దానినుండి వేలాడు నట్టి నీలిరంగు గుడ్డలు కట్టబడెను—

రాజుగారి స్వంతఎస్టేటులోని స్వంత సేద్యగాండ్లు ౩౦౦ మంది బాల్యారోగ్యులుమండి లండనుకు వచ్చుటకు రైలుబండి ఏర్పాటు చేయబడినది—వారిని మోటారుకారులమీద బకింగుహాం రాజమందిరమునకు తీసికొనివచ్చుటకు మోటారుకార్ల ఏర్పాటు చేయబడినవి—పట్టాభిషేక దినము రాత్రి వారు తిరిగివెళ్లెదరు—

భారత రాజప్రతినిధి ప్రకటన

సిమ్లా: మే ౧౦

రాజుగారి పట్టాభిషేక సందర్భమున భారత రాజప్రతినిధి యీక్రింది ప్రకటన గావించుచున్నారు:—

పంచమజార్జిగారి వారసుడైన ఆరవజార్జి చక్రవర్తియొక్కయు వారిపత్ని ఎలిజబెత్తు రాణియొక్కయు పట్టాభిషేకమహోత్సవమును నేడు మనము జరుపుచున్నాము. ఈరాజదంపతులు మనకు క్రొత్తవారుకారు. వారిప్రజల క్షేమాభివృద్ధికొరకే వారిజీవితములుసదా వినియోగింపబడుచున్నవి. పంచమజార్జిప్రభువర్యులవలెనే వీరునుతమ విద్యుక్తధర్మములను నిర్వర్తించి ప్రజానురాగమును చూరగొనుచున్నారు. భారతదేశములో నేడు క్రొత్తరాజుగారి ప్రభుత్వము ప్రారంభమగుటయే గాక, భారతదేశమందొక నూత్న రాజ్యాంగయుగముకూడ ప్రారంభమై యున్నది. బ్రిటిషుసామ్రాజ్యములో అంతర్భాగములుగా చేరియున్న వివిధజాతులవారందరును ఒక్క రాజునేలుబడిని శిరసావహించుచు ఐకమత్యము పొందుచున్నారు. వివిధజాతులవారిని సమాకర్షించి ఏకముఖమునకు తీసికొనిరాగల ప్రభావమూర్తి యీచక్రవర్తి. మన పురోభివృద్ధికి యీరాజదంపతులు చేయూత నొసగి ధర్మమార్గదర్శకులై వెలయుదురుగాక! ఆట్టి ఆరవజార్జిని మనచక్రవర్తిగా శిరసావహించుటకు మన మెంతయు సంతసింపగలవారము. మనలోమనకుగల విభేదములను నేడుత్రోసిపుచ్చి ఆచక్రవర్తి మొదల మనము విధేయులముగా చూపవలసిన ప్రభుభక్తిని నేడువెల్లడించుచు, భగవంతుడు మన చక్రవర్తిని రక్షించుగాకయని ఆయన ప్రతినిధి నైనట్టి నేను, భారతదేశప్రజల సమస్తమునను భారతదేశ సంస్థానాధీశులతరపునను ప్రార్థించుచున్నాను.

పట్టాభిషేకమువల్ల విదేశీయులు ఇంగ్లాండులో వెచ్చింపగల ద్రవ్యము

ఆర్థికవిషయములకు సంబంధించిన ఒకవారపత్రిక యీక్రింది లెక్కవివరములను ప్రకటించుచున్నది:—

పట్టాభిషేకపు ఊరేగింపుజరిగెడి రాజమార్గమంతయును ౬మైళ్లు నిడివిగలది. ఈ మార్గమున కిరుప్రక్కలను జనులుచేరియుండి ఊరేగింపునుచూడవలసియున్నారు. ఊరేగింపు చూచుటకై ఆరాజమార్గము వెంట స్థావరములు కావలసినవారు టిక్కెట్లులనుకొని యనుముల నుచెల్లింతురు. ఈవిధముగా ౧౦ లక్షల పౌనుల ద్రవ్యము వసూలుకాగలదు. ౧౦ లక్షల మంది జనులు ప్రేక్షకులుగావచ్చి యీరుసుము మొత్తమును చెల్లింతురు. వీరిలో ౨ లక్షలమంది బ్రిటిషుసామ్రాజ్యాంతర్గత దేశాలనుండియు ఇతర విదేశాలనుండియు వచ్చినపరదేశీయులుగా నుందురు. ఈ ౨ లక్షలమందిలో బ్రిటిషు సామ్రాజ్య దేశాలవారుమాత్రమే ౭౦ వేలమందియుండగలరు. ఐరోపాఖండములోని ఇతర దేశాలవారు ఒకలక్షమంది యుండగలరు

ఇంగ్లాండులోని వేర్వేరు మండలములనుండి వచ్చెడివారు ౫ లక్షలమంది యుండగలరు—ఇతరదేశాలనుండి యీపట్టాభిషేకమునకై వచ్చినవారు ఇంగ్లాండులో మకాము చేసినకాలమున ౨౫౦ లక్షలపౌనుల ద్రవ్యమును వెచ్చింపగలరు— ఇందులో బ్రిటిషు సామ్రాజ్యాంతర్గత రాజ్యాలవారే ౨౧౦ లక్షలపౌనులవరకు ఇంగ్లాండులో ఖర్చుచేసి వెళ్ళగలరు—

సార్వభౌమ దంపతులు

సాధకార్థమైన ఊరేగింపు

వచ్చినప్రేక్షకజనులు మమారు ౧౦ లక్షలమంది లండను పశ్చిమభాగమునందు గతరాత్రి వేడుకలు వినోదములతో గొప్పసంబరము చేసిరి. సాధకార్థమైనఊరేగింపు చూచుటకై ఆర్ధరాత్రినుండియు జనులువచ్చి వర్షపాతముల కైనను జడియకతడియుచు రాత్రియంతయును వీధులలో నేలనుకుచు కాలంగడపిరి— ఉదయం ౬—౪౫ గంటలు కాగానే బకింగుహాం రాజమందిరమునుండి ఊరేగింపుబయలుదేరను— ఉదయము ౬ గంటలకు వీధులన్నియు క్రిక్కిరిసిపోయెను రాజవీధులకిరుప్రక్కలను నిలువబడి చూచుటకు కొన్ని ఉన్నతపీఠములు అమర్చబడెను—దానిమీదకూర్చుండుటకై మనిషికి ౩ పెన్నీలనిచ్చిరి— ఈమొత్తము ధర్మకార్యములకు వినియోగమగునట; విండ్సరులో ఆదివారము నాడు మకాము చేసి రాజుగారును రాణీగారును తమ రాకుమార్తెలతోసహా నేటి మధ్యాహ్నము లండనుకువచ్చిరి— వీరిమోటారులు పోవుటకుకూడ జనసమ్మర్దములో చాలకష్టమయ్యెను—రాజకుటుంబముపకుజనులు జయవాదములనుపల్కుచు కేకలువేయుచునేయుండిరి—

రాజబంధువుల ఆగమనము

మే ౧౧వ తేదివారు

ఇతరదేశాల రాజకుటుంబీకులందరును చాలమందివచ్చిరి—

నార్వేదేశపు యువరాజును యువరాజ్ఞియును, ఫ్లాండర్సుప్రభువున్ను హాలండు రాకుమారుడు. భార్యయును, యుగోస్లావియా రాకుమారుడు ఆతనిభార్యయును, రుమానియా యువరాజును గ్రీసుదేశపు యువరాజును, హానోవరువంశపు రాకుమారుడగు ఎర్నెస్టుఆగస్టుసున్ను ప్రష్యా రాకుమారుడగు ఫ్రెడరిక్కున్నువచ్చిరి— నార్వేరాణియును డెన్మార్కు యువరాజును ఆతనిభార్యయును, గ్రీసు రాకుమారుడగు నికోలాసున్ను ఈవరకేవచ్చిరి జూలియానా రాకుమార్తెయును, బెర్నుహార్డు రాకుమారుడును లివర్పూలువీధి స్టేషనులోదిగినప్పుడు అర్థరుకన్నాటు రాకుమారుడు వారికి స్వాగత మొసంగెను.

ప్రభుత్వవిధానము

భూమ్యాదాయశాఖలో క్రొత్తపద్ధతులు

“నిజామతు అత్యాతు”అని భూమ్యాదాయశాఖకు సంబంధించిన ఉపశాఖలో అభియోగములసంఖ్య అధికమగుటచే తాత్కాలికముగా సంవత్సరము మూడుమాసములకై పైఉపశాఖకు తదంగముగా జాయదునిజామతు అత్యాతు అనునొకరిని అధికముగాస్థాపించుటకు ప్రభువుగారు ఆజ్ఞాపించియున్నారు. దీనిలో నవాబు మాషూకుయార్జంగు బహద్దురుగా రధిపతులుగానుందురు. మరియు ఈదిగువప్రకారము నియమములేర్పడినవి. ౧. మురాఫా అభియోగములు నాజం అత్యాతుగారు తమ అభిప్రాయానుసారముగా ఉపసంఘములకు మార్చుచుందురు. ౨. నెంబరి అభియోగములు ఉపశాఖలో తీర్పులగుచున్నకొలది పైశాఖనుండి మార్చుచుందురు. ౩. కొన్ని అభియోగము వాటిలక్షణములబట్టి అందుమిక్కిలి సంఖ్యసాక్షుల వాఙ్మూలముతీసికొనవలసియున్న లేక వాదిప్రతివాదుల స్వస్థలములందు వాఙ్మూలముతీసికొన వలసియున్న వాది, ప్రతివాదులసౌకర్యార్థమై అత్యాతు నాజం లేక జాయదు నాజంగారు తమ అధికారములనుబట్టిపెట్టుచుందురు. అవసరమనితోచినచో ఆ వాంశాఖకు సంబంధించిన కార్యాలయములను వీరు పరిశీలించవచ్చును. ఈనిబంధనలు ౧౩౪౬ ఫసలి ఖుర్దాదు ౧౩వ తేది హుకుం నెం॥ ౪౪ ద్వారా వెలువడినవి.

సర్ కె.వి. రెడ్డిగారిచర్యను జస్టిసుపక్షము నిరసించుట

మదరాసు; మే ౯:—

జస్టిసుపక్ష కార్యనిర్వాహకవర్గ సమావేశము నిన్నటిదినమున బొబ్బిలిరాజాగారి అధ్యక్షతను, వారి బంగళాయగు బ్రాన్సన్ బాగునందు జరిగెను. మంత్రిపదవుల స్వీకరింపనందులకు కాంగ్రెసుపక్ష చర్యనునిరసించుచు, శాసనసభ కెన్నుకొనబడనివ్యక్తికి మంత్రిగ నియమించుటను ఆక్షేపించుచు మంత్రిపదవుల స్వీకరించిన జస్టిసుపక్ష ప్రముఖుల సంప్రదించియేవారటుల చేసిరని తెలుపుచు, తీర్మానములు గావింపబడెను.

ఇరాకు పార్లమెంటుమెంబర్ల అరెస్టు

విప్లవప్రయత్నములు చేయుచున్నారట

కెయిరో: మే ౧౧:—

ఇరాకుపార్లమెంటు మెంబరులుగను [బాగ్దాదు మండలమునుండి ఎన్నుకోబడినవారు] అరెస్టుచేయబడిరి— దినానీపరగణాలోతీరు ప్రభావిప్లవమును పురికొల్పుచున్నారను కారణమునవీరు అరెస్టుచేయబడిరి— అచటుకు పటాలములు పంపబడెను—

ఆంధ్ర మహా స్థాయి సంఘము

౨౫—౪—౧౯౩౭ నాటి సమావేశములో అంగీకరింప బడిన చిత్తు తీర్మానములు

(౧) ధాతసంవత్సర కార్తీకమాసము నుంచి ఫాల్గుణమాసాంతమువరకు కార్యదర్శిచే సిద్ధపరుపబడిన స్థాయిసంఘ కార్యనివేదికను ఈ సభవారు అంగీకరించు చున్నారు

(౨) రైటు ఆనరబుల్ సర్, అక్బరు నవాబు హైదరుజంగు బహద్దురు K. T. P. C. గారు, హైదరాబాదు ప్రభుత్వ కార్యనిర్వాహక సభాధ్యక్షులుగా, ప్రధాన మంత్రిస్థానమున, నియమింపబడి నందునకు, ఈసభవారు తమ హృదయ పూర్వకమైన సంతసము ప్రకటించుచు, శ్రీవారికి అభినందనములు విన్నవించు కొనుచున్నారు

(౩) చిరకాలమునుంచి ఇంతవరకు ఉన్నత న్యాయస్థానములో ప్రధాన న్యాయమూర్తిగపనిచేసి అనుభవజ్ఞులైనవారు జాబుమిర్జా యారజంగు బహద్దురుగారు, న్యాయశాఖ మంత్రిగా నియమింపబడినందునకు, ఈ సభవారు, తమసంతసమును, అభినంద నములు తెలుపుకొనుచున్నారు

(౪) స్థాయిసంఘసభ్యులగు విఖ్యాత ఆంధ్ర న్యాయవాదులును, శాసనసభా సభ్యులు నగు శ్రీయుత కొండా వేంకటరంగారెడ్డిగారు, శాసనసభలో ప్రవేశపెట్టిన చిత్తుశాసనములకును, ఆంధ్ర మహాసభా తీర్మానములకును సన్నిహితసంబంధమున్నందున తీవ్రముగ అందుకు కావలసిన ఆచరణ లోనికి తెచ్చుటకు ఎక్కువలాభము కలిగి నందునకు, ఈసభవారు శ్రీ అనుమగ కృషిసల్పిన శ్రీయుతరెడ్డిగారికి, తమహార్దిక అభినందనములు తెలుపుచున్నారు.

(౫) కార్యకారిణీ సభవారిచే (౯—౪—౩౭) సిద్ధపరుపబడిన ఈశ్వరసంవత్ ఆదాయ వ్యయవివరణ పత్రికను (బడ్జెటు) ఈసభ వారంగీకరించుచున్నారు.

(౬) వానమకొండలో సమావేశమైన స్థాయిసంఘము వారిచే అంగీకరింప బడిన [౧౫—౧౧—౩౬] హరిజనోద్ధరణకమ్మీకు సంబంధించిన తీర్మానములో కొంతమార్పు అవసరమని తెలియు, దీనికొరకేర్పడిన ఉపసంఘము వారినిద్దరి నిరీక్షించక సాధారణనిధిలో [౧౦౦౦] రూప్యములకంటె, హెచ్చినతోక్కము సమకూడుటతోడనే, పనులుప్రారంభించవలెనని ఈసభవారు తీర్మానించుచున్నారు

[౭] స్థాయిసంఘపక్షమున తన్నిర్మాణ కార్యక్రమము లో పనిచేయుటకుఉద్యోగులకు, ప్రయాణవ్యయములు [కనీసతరగతి] వారుకోరినట్లుపంపినచో, ఈ సంఘము భరించవలయునని ఈసభవా రంగీకరించుచున్నారు

[౮] వరంగలు జిల్లా సంఘస్థాపనకు, ప్రయత్నములుజరిగి, ఇంతవరకు సఫలముకాని కారణము లాలోచించి తత్సంఘస్థాపనకొరకు అధ్యక్షులవారు సూచించిన మార్గములను పరిశీలించినమీదట స్థానిక ప్రముఖులకు ఒకమాసము అవకాశ మిచ్చి పిమ్మట ఒకఉపసంఘమును యేర్పాటు చేసి కార్యక్రమమును ప్రారంభింపజేయుటకు అధ్యక్షులు అధికారము కలిగియుండవలెననియు జిల్లాసంఘస్థాపనకు రమనితలచుచు, వరంగల్ జిల్లా ప్రముఖులను ఈసభవారు మరలమరల కోరుచున్నారు

[౯] నిరక్షరమహా సభావార్షిక సంఘుపతులను ఇంతవరకు లెక్కలపరిష్కారము చేయనందున ఈపద్ధతి ప్రజాహిత కార్యములకు తత్కార్యపరులకును, అపకీర్తికలిగించునని భీతిల్లుచు, ఈసభవారు తమనిరాకరణ ప్రకటించుచు, యికపైననుకూడ నే ఈవ్యవహారము పరిష్కరించవలెనని ఆహ్వానసంఘము వారిని కోరుచున్నారు

[౧౦] దేవరకొండ తీర్మానసందర్భములో, శ్రీ వేంకటరంగారెడ్డిగారు ప్రవేశపెట్టనది గుళాపనముల శిక్షనుగూర్చిన [ముసాయిదా] సంపాదించుట అవసరమనిఎంచుచు, తత్సందర్భములో ప్రదాను, గాంధీయి రాజదారియందుపరిస్థితులుపరిశీలించుటకు ఒకఉద్యోగి ప్రత్యేకించుటకు కార్యకారిణీసభవారిని, ఈసభ వారు కోరుచున్నారు

[౧౧] రాజ్యాంగములందు వర్ణాధిక్యమువలన తెలంగాణాలో యేయే ప్రాంతముండు దు స్థితులకున్నట్టుమకలిగినచో ఆ స్థితిపర్యాలు మాఫీవిషయమున ప్రభుత్వము వారిని ప్రార్థించవలెనని

[౧౨] నిజామాబాదు జిల్లావారి యాహ్వానమంగీకరించి ఆరవమహాసభ అజిల్లాలో చేయుటకు స్థాయిసంఘము ౧౯౪౬ లో [illegible] చున్నారు

బీజ్ బంద్

మద్రాసు ఆర్యవైద్యాశ్రమువారి ప్రసిద్ధి కెక్కినమందు

నీరయిన వీర్యమును గట్టిపరచును నపుంసకత్వమును తొలగించును సంసారసుఖమునిచ్చును సంతానవంతులుగ చేయును

20మాత్రల సీసా1కిరు2-8-0 వి.పి. చార్జిజేరు

ఆంధ్రశ్రీకంపెని

౧౧౫౧ ఇస్సామియాబజారు హైదరాబాదు-దక్కను

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో — చందానంబరు తమకుపంపుపత్రిక పై నుండును

నపుంసకతైలం

బాల్యములో ముష్టిమైథునంచేసిన రంకు రోగములచేతను, కొంపరిమితిలేకుండ భోగించుటచేతను, చిన్నవైవనమున ఉడిగిపోయిన నరములకు [illegible] బలము, పుష్టి, గావు, సాదవు, పెరిగి యిచ్చును [illegible] కలిగించును

1 సీసా రు 10 వి పి 0 ౧ 0

—చెముడుకు— అమోఘమైనమందు

చెముడు—చెవిలోపోటు హోరు చీముకారుట గ్యారంటీగా పదురుటకు 23 సంవత్సరములనుండి [illegible] ప్రసిద్ధికెక్కినమందు

1 సీసా రు 5-0-0 వి పి 0-6-0

వరిబీజం-బుడ్డ

ఆపరేషను అవసరంలేకుండ వరిబీజం, బుడ్డ [హైడ్రోసిల్] వాపు-పోటు ఆంగము చిన్నదైపోవుట, మొదటినుంచి ఉన్నప్పటికి లోపలికిపైకి మందులక్కల్లు గ్యారంటీగా కుదురును 1 మాసంలో కొంతకు మంచిగాను.1 కాలకు2మందులు రు10-0-0 వి పి 0-8-0

అరిమొల

అనేకమందులతిని [illegible] కుదురని ఆసలు తిరిగివచ్చినదని గ్యారంటీగా [illegible] మాసములో లోపలికిమందు [illegible] 1మాసంమందు రు 15 వి. పి. అ. 8.

...గారితైలుమందు

యీమందు కొంచెం కండ్లలో వేసినయెడల కట్టిన కోశం, మొక్కెనచోటు, బాధపోయి హాయిగా 3 నిమిషములలోనిద్రపట్టును, గాంధీమహాత్ముడు నిజాముకు [illegible] పాముకాటుకుగూడ అద్భుతముగా పనిచేయును ౧ సీసా రు ౧ విపి ౦-౬-౦ డజను రు ౧౦

డాక్టర్ రత్నం(బదర్సు, మెడికల్ హాల్ ౨౫౨౮ ది మలక్ పేట హైదరాబాదు.

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

పుల్లోవర్ సూటర్స్, పుల్లోవర్ అండ్ కాటన్ సాక్స్, బ్లౌజెస్ మొదలైన అన్ని రకములు కాటన్ అండ్ సిల్కులో, ప్రాక్స్ అన్నిరకములు, సిల్కు అండ్ కాటన్ దస్తీలు, ఫర్ ఫోల్డింగ్, చెస్టర్ ఫోల్డింగ్, సాలార్ జంగ్ షేప్, కాశ్మీర్ పుల్లోవర్ మొదలైన అన్ని రకముల టోపీలు సిద్ధముగా దొరకును.

ముఖ్యముగా గమనింపుము —ఆర్డర్లపై కోరినప్రకారం టోపీలనుయిరువదినాలుగుగంటలలో తయారుచేసి యివ్వగలము

ఆర్. గోపాల్
జనరల్ క్యాప్ మర్చంటు
బస్ స్టాండ్ కోటి, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్షిణ

మనవి

గమనించుడు!! ముఖ్యమైనవిషయము!!

వి. పి. ఆర్డర్లు యిచ్చువారు తమపేరు, గ్రామముపేరు, పోస్టాఫీసుపేరు, తాలూకా, జిల్లాలనువివరముగా వ్రాయవలెను. లేనిచో వారి ఆర్డరు పంపబడవు

కోరినవారికి కేటలాగు ఉచితముగా

పంపబడును.

రు 1-0-0 లోపుగా ఖరీదుగల పుస్తకములకు ఆర్డరిచ్చువారు పోస్టేజి తో సహా మనియార్డరుద్వారా పంపిన, పుస్తకములు బుక్ పోస్టుగా పంపబడును.

[illegible] భారీగా ఆర్డరిచ్చు వర్తకులకు విరివిగా మాపుస్తకములపై కమీషను యివ్వబడును.

[illegible] పుస్తకములు దొరకగలవు.

వేంకట్రామా అండుకో.
మార్కెట్టువీధి, సికింద్రాబాదు-దక్కను.

బలపపురాతి సున్నము

యొక్క ప్రఖ్యాతి దాని మంచితనమనే అద్దములో గానవగును.

బలపపురాతి సున్నముచే చేయబడినకప్పు తక్కువలోతక్కువ నూటికి ౨౦వంతులు చౌకపడును.

ఘట్టితనము మరియు కట్టడపు సౌకర్యములలో నూరురెట్లుమెరుగు.

మా గోదాములో చూచి పరీక్షించుకోవచ్చును.

1 కప్పుమీద నీళ్ళు నిలిపి చూడుడు. 2 బరువువేసి చూడుడు.

హైదరాబాదు మార్బుల్ వర్క్సు

Saba & Co హైదరాబాదు-దక్కను.

విషయములన్నియును దేశభాషలలో నేర్పవలయును

[illegible] విద్యావిషయక మహాసభా తీర్మానములు

తంజావూరులో సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను మద్రాసు విద్యావిషయక మహాసభ జరిగినది. అందు ప్రాథమికోపాధ్యాయుల జీతములను హెచ్చించుటకు ఒకవిచారణ సంఘమును నియమించి, ప్రాథమికోపాధ్యాయులకు మంచి ప్రోత్సాహమీయవలయునని ప్రభుత్వమును కోరిరి.

సెకండరీ విద్యా విధానములో, ఇప్పుడున్న కొన్ని పాఠశాలలు రద్దుచేసి కొన్ని ప్రాంతములకు ఒక కేంద్ర పాఠశాలను ఏర్పరచవలెనని ప్రభుత్వము ఆలోచించు విధానము మంచిదికాదని, సభవారు అభిప్రాయపడిరి.

గ్రామములలోగాని, కొన్ని గ్రామసమూహములలోగాని స్కూలుబోర్డులను స్థాపించవలయును వీనిలో విద్యాసంస్థలకు స్థానికయజమానులకు, ఉపాధ్యాయులకు మేనేజరులకు రు ౫౦లకంటె ఎక్కువ జీతమిచ్చు పోషకులకు ప్రాతినిధ్యముండవలెను.

సెకండరీదాయము విద్యావిషయకమైనపన్ను, ప్రభుత్వపు గ్రాంటు, జరిమానాలు సహాకారనిధులు శాశ్వతములు స్కూలుబోర్డుకిచ్చి [illegible] సుమలనుండి రాబట్టవలెను. ప్రాథమిక పాఠశాలలన్నియును స్కూలుబోర్డుల అధికారములో నుంచవలయును. ప్రతిప్రాంతమునను, ఒక పల్లెబడి యుండవలెను. అందరిని నిర్బంధముగా చదివించవలయును. పిల్లలను బడికిపంపనివారిపై జరిమానాలు విధించవలయును. ప్రాథమికవిద్య ౫ఏండ్లలో పూర్తికావలెను. [illegible] వృత్తిపరిశీలన, పరిశ్రమలు, చరిత్ర, జాగ్రఫీ, దేశాపరిశ్రమ, తోటపని మొదలగునవి పిల్లలకు నేర్పవలెను. పుస్తకములు నోటుపుస్తకములుకూడ స్కూలుబోర్డువారే సప్లయి చేయవలయును.

స్కూలుకుపోవు పిల్లలవయస్సు ౫ఏండ్లనుండి ౧౨ఏండ్లవరకుగా నుండవలెను. స్కూలుబోర్డులు గ్రాంటులిచ్చుట క్రొత్తస్కూళ్లను [illegible] చేయుట ఒక గ్రంథాలయమును, ఒక పఠనాలయమును ఏర్పరచుట నిర్బంధవిద్య అమలుజరుపుట మున్నగునవి.

పరీక్షలను రద్దుచేయవలెనను తీర్మానముపై తీవ్రచర్చజరిగెను. వోటుకు పెట్టగా ౧౩౦ మంది ప్రతికూలురుగాను ౧౦౭గురు అనుకూలురుగాను ఉండుటచే తీర్మానము నెగ్గలేదు. దీని విషయమై రాజగోపాలాచారిగారి అభిప్రాయమడుగగా తన కీవిషయము తెలియదనియు ఇందులో అనుభవజ్ఞులైన నిపుణులను ఈవిషయమును గమనింపుమనియు తెలిపిరి.

శాస్త్రములన్నియును దేశభాషలలోనే నేర్పవలయునని తెలిపిరి. హిందీనిర్బంధముగా అన్ని పాఠశాలలలోను నేర్పవలెనని మరియొక తీర్మానము చేసిరి.

అహమదాబాదులో మత కలహములు

అహమ్మదాబాదు మే౧౦

హిందువివాహపు యూరేగింపు సంగీతవాద్యములతో ఒకమసీదు ప్రక్కగుండి పోవుట కలహకారణముగ కంపస్ మెంటు దగ్గర హిందూముస్లిముల కొట్లాటజరిగినట్లు తెలియుచున్నది. వెంటనే పోలీసులు కలహప్రదేశమునకువచ్చి సద్దుబాటుచేసిరి. ఈసందర్భములో ౯గురు అరెస్టు చేయబడిరి. చాలమందికి గాయములు తగులగా ఆస్పత్రికి కొంపోబడిరి.

అఖిలభారత పశువృద్ధి మహాసభ

సిమ్లాలో మే ౨౫వ తేదిని అఖిలభారత పశువృద్ధిమహాసభజరుగును. ఆసభను వైసరాయిగారు తెరచెదరు. ఆసభలో పశువులను అభివృద్ధిచేయుటగురించి ప్రసంగించెదరు. దీనికై ప్రతిరాష్ట్రములోను ఒకసంఘమును ఏర్పాటుచేసెదరు. దానిలో ఒకవృక్షశాస్త్రజ్ఞుడు, ఒకపశువైద్యశాస్త్రజ్ఞుడు, ఒక వ్యవసాయశాస్త్రజ్ఞుడు, మున్నగువారుందురు.

ఈసంఘమువారు ప్రభుత్వపు అడవులలోని శూన్యప్రదేశములలో పశువులు మేయుటకు పచ్చికబీడులవృద్ధిచేయించెదరు. వారు స్థానిక ప్రభుత్వమునకు యోచనలను గురించి తెలియపరచెదరు. అడవులలో పశువులను వదలుట, వాటిసంఖ్యను నియామకము చేయుట మున్నగువాటికి ఒకఅధికారవర్గము నేర్పరచెదరు.

రైతు ఐకమత్య సంఘస్థాపన

చందశుద్దాదు సగ౧౭౮ ఉభసలీ వారీఖున మధిరగ్రామమున "ఐకమత్యక రైతు సంఘ"అను నామకరణముతో ఒక సంఘము స్థాపించబడినది.

అధ్యక్షుడు
[౧] మ॥రా॥ చెరుకుమల్లి హనుమయ్యగారు
ఉపాధ్యక్షుడు
[౨] మ॥రా॥ కోమటి డి వరసయ్యగారు
కార్యదర్శి
[౩] డాక్టరు రామగోవిందంగారు
సహాయ కార్యదర్శి
[౪] మ॥రా॥ వంకాయలపాటి వెంకటప్పయ్యగారు
కోశాధిపతి
[౫] మ॥రా॥ మక్కెన బసవయ్యగారు

కార్యనిర్వాహక సభ్యులు
౧ మ॥రా॥ కట్టా వెంకట్రాయుడుగారు
౨ ,, వంకాయలపాటి వెంకటనారాయణగారు
౩ ,, ముత్తారపు నారాయణగారు
౪ ,, కట్టా హనుమయ్యగారు
౫ ,, చిక్కా రమణయ్యగారు
౬ ,, వంకాయలపాటి సత్యనారాయణగారు
౭ ,, మక్కెన వెంకటేశ్వర్లుగారు
౮ ,, మల్లిడి అప్పయ్యగారు
౯ ,, ఒంపి రామయ్యగారు

సదరుసంఘంలో మూలధనంనిమిత్తం ద్రవ్య సహాయంచేసినవారు
రు ౧|౦ మ॥రా॥ డా॥ రామగోవిందంగారు మధిర (బండి)
రు ౧|౦ ,, చెరుకుమల్లి హనుమయ్యగారు మధిర (హాలి)
రు ౧|౦ ,, వంకాయలపాటి వెంకటప్పయ్యగారు [బండి]
రు ౦|౦ ,, బండి రామయ్యగారు మధిర
రు ౦॥౦ ,, కట్టా నారాయణగారు మధిర
రు ౦॥౦ ,, కోమటి డి వరసయ్యగారు మధిర
రు ౦|౦ ,, మక్కెన వెంకటేశ్వర్లుగారు మధిర
రు ౦|౦ ,, మల్లిడి అప్పయ్యగారు మధిర
రు ౦|౦ ,, కట్టా హనుమయ్యగారు మధిర
రు ౦|౦ ,, వంకాయలపాటి సత్యనారాయణగారు మధిర

కమ్మవిద్యార్థి భవన శంకుస్థాపన

ఖమ్మంమెట్టు [illegible]

ఈశ్వర నామ సం॥ చైత్ర బ॥ ౭లు సోమవారం (ది ౩-౫-౩౭) ఉదయము ౧౧-౩౦ గంటలకు కమ్మవిద్యార్థి వసతిగృహ నిర్మాణమునకు బునియాది రాయి వేయబడినది.

శ్రీయుత విప్పర్ల వెంకటప్పయ్యవర్మగారిచే ఆలీజనాబు జహీరు అహమ్మదు సాహెబ్, [illegible] దుయ్యంతాలుకదారు (మున్సరిం) ఆహ్వానింపబడిరి. బునియాదిరాయి ఆలీజనాబు జహీరు అహమ్మదు సాహెబుగారిచే సరియగు లగ్నములో స్థాపించబడినది.

వసతిగృహము యొక్క తాత్కాలిక గృహములో చిన్న అల్పాహారవిందొకటి యేర్పరచబడినది. గ్రామములోని ప్రముఖులందరు ఆహ్వానింపబడినారు. సుమారు ౫౦౦మంది పౌరులు దయచేసియుండిరి.

అల్పాహారముల తరువాత శ్రీయుత వేముకంటి రామకిషన్ రావు పంతులుగారు (హైకోర్టువకీలు పూర్వము) కమ్మవారియొక్క ఔన్నత్యమును గూర్చి యుపన్యసించుచు గంటికోట, అమరావతి, మున్నగు దుర్గములు పాలించినవారి చరిత్రములు చక్కగా వివరించి విశదీకరించినందులకు వారికి మా కృతజ్ఞతావందనము లర్పించుచున్నాము.

తర్వాత సభ జయప్రదముగా జయజయ ధ్వానములతో ముగించబడినది.

ఇట్లు
కాం వెంకయ్యచౌదరి
మేనేజరు క వి వ సంఘము

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

Vol. 12. | Thursday 13—5—1937 | No. 2

ఇంగ్లండులో రాజాగారి పట్టాభిషేకము కాగానే ఆనటుమంత్రివర్గములో మార్పువచ్చునట. ప్రధానమంత్రి బాల్డ్విన్, మేక్డొనాల్డు గార్లు విరమించెదరట. వారిస్థానములో వచ్చేవారిలో చర్చిలుగారొకరట. చర్చిలు సాధారణముగ ఇండియా స్వాతంత్ర్యానికి వ్యతిరేకి. మొన్న గవర్నరులు కాంగ్రెసుపార్టీకి వాగ్దానములనీయరాదని గట్టిగా పట్టుపట్టి అడ్డుపడినవారు యీతడేనని చెప్పబడినది. త్వరలో మంత్రిత్వము స్వీకరించెడిచర్చిలు ముందుమాత్రము తనపట్టువీడునా? మొన్న పశ్చిమోత్తర రాష్ట్రములలో కాంగ్రెసువారు ఆనటీమంత్రివర్గముపై విశ్వాసరాహిత్యతీర్మానమును ప్రతిపాదించెదమనగా గవర్నరు ఏమాసము గడువానికి శాసనసభా కార్యక్రమములో చేర్పయుండనలేదు. దేశములో ఎంత ఆందోళన జరుగుచున్నను ప్రభుత్వమేమియు యోచించుచున్నట్లగుపడదు. ఇదియిట్లుండ ఆనాయకమంత్రులు ప్రతిరాష్ట్రములోను వారు చేయబోవు కార్యక్రమాళికను ప్రకటించిరి. భూమిపన్నులోరూపాయికి పావలాలుతగ్గింపు. గ్రామపరిశ్రమల అభివృద్ధి, రైతులఋణములుతగ్గింపు. సామ్యవాదము వినుటు—యీ మొదలైనపనులకు కోటిమోహాయల అప్పుచేయుదురట. వాగ్దానములను నిరాకరించుట మంచికే వచ్చినదంటారు సామ్రాజ్యవాద నాయకులు. సాధారణపరిస్థితులలో గవర్నరు కలుగజేసికొనరాదు. విపరీతపరిస్థితులలో వారియుద్దేశముంబూడు సాక్షిగాను. "సాధారణ"శబ్దమునకు నిర్వచనమెట్లు చేయవలెనో నిర్ధారణ యుండవలెనుకదా. గవర్నమెంటువారు కాంగ్రెసువారుచేసేపన్ని ఆసాధారణముగనే కొన్పించును. ఏ జీవదిననూ కుదురకున్ననూ ఏప్రిల్ ప్రారంభమునుండి ఆరునెలలలోపల శాసనసభను సమావేశపరుచవలెనుకదా. అప్పుడుకూడ విశ్వాసరాహిత్యతీర్మానములు వచ్చినచో ఏమర్పాటుగాను చేసినట్లు చెయుదురో, ముందుగా రాజీకివత్తురా లేక శాసనసభలను రద్దుచేసి తిర్గ ఎన్నికలను జరుపుదురో మూడు సంవత్సరములపాటు స్థిరమంత్రివర్గము [స్టేబిల్ మినిష్ట్రీ]ని నియమించుదురో చెప్పజాలకున్నము.

* * *

భోన్స్లాక్షాత్ర విశ్వవిద్యాలయము నాసికలో జూన్ 15వ తేదీని ప్రారంభింపబడునని డాక్టరు మూంజేగారు ప్రకటించిరి. హిందువుల లోపల క్షాత్రాగ్నిని ప్రజ్వలింపజేయుటకు బాలకృష్ణ శివరాముడు దీక్షవహించెను. మూంజే సర్వదా కార్యవాది. పట్టుదలతో ఏపనినైనను నిర్వహించును. క్షాత్రవిద్యాలయమును తన జీవితేచ్ఛమన్నట్లా చేసికొనెను. ఈవిద్యాలయమునకు ఆంధ్రులెందరు విద్యార్థులను పంపెదరో చూడవలసియున్నది. భోన్స్లాక్షాత్రవిద్యాలయము సర్వసైనికముల యభివృద్ధినొంది శాఖోపశాఖలతో విరాజిల్లుగాక!

* * *

కాంగ్రెసు వర్కింగు చేసిన ప్రకటన మంచికే వచ్చినదని చెప్పవచ్చును. నేడు కేంద్రమంత్రియు ... సంఖ్యాకులను సం... అల్పసంఖ్యాకుల సనాతన... కట్టిపెట్టబడినది సంస్కరణవాదుల ... అధికసంఖ్యయే కొనసాగినవారిని మెప్పి [illegible]

ఇష్టాగోష్ఠి

—ఆంగీరసుడు

తిరువాన్కూరుసంస్థానము సమర్థించుచున్నది. దేవాలయధర్మనిర్వహణాధికారి రైమాలీ గారువీరి పక్షము మిగతా భారతభూమిలో విశేషసంఖ్యాకులు వాక్రించుచున్నారు. సిక్కుమ్ శ్రీఅనంతపద్మనాభస్వామివద్దకుహరిజనయాత్రలు వివిధరాష్ట్రములనుండిసాగుచున్నవి. తిరువాన్కూరు—కొచ్చినులమధ్య జరిగెడి తగవుపర్యవసానముగా సనాతనులపలుకుబడి క్షీణించి సంస్కరణవాదులకు బలముహెచ్చుట, మహారాజు ప్రజలవిశ్వాసమును కోల్పోవుటజరుగును—కొలదికాలములోనే హరిజనులకు కొచ్చినురాజ్యములోకూడ తిరువాన్కూరు హక్కులు లభించితీరును.

* * *

యథేచ్ఛగా వసూలుచేసే మిరాశీని ఎవరైననూ దానిజాయితీనిగురించిప్రశ్నించినచో కోపము రాకమానదు. అట్లే జవహరులాలుగారు ముస్లిము జనసామాన్యముతో కాంగ్రెసునకు సంబంధము యుండవలెననేసరికి జిన్నాగారు ఉలికిపడిరి, మౌలానా షౌకతాలీగారు కంగారుపడిరి. జౌను వారము స్లింలీగుయీ నామసుహోయిగా ననుభవించుచున్నారు. నారికులతత్వ దేశసేవ ఆత్మ లేకుండ సాగుచున్నది. దానిని బ్రిటిషు ప్రభుత్వము ప్రోత్సహించుచున్నది, ప్రత్యేక శాసనసభానియోజకవర్గములు కట్టని కోటలవలె కాపాడుచున్నవి. ఇంక జవహర్లాలుగారి ప్రతిపాదనము కర్ణకఠోరముగనుండదా? కానియీ సారి మాత్రము విశేష సంఖ్యాకులుగ మహమ్మదీయ సోదరులు కాంగ్రెసులో చేరుదురని తోచుచున్నది.

* * *

ఈసారి ఆంధ్రరాష్ట్రములో ఈశ్వరసంవత్సరాదిని ఆంధ్రాభ్యుదయ మహోత్సవములు సరిగా సాగలేదు. ఆంధ్రమహాసభా కార్యదర్శి శ్రీ రామనరసింహం పంతులుగారి స్వహస్తముచే త్రిగిరి ప్రచారము చేయలేకపోయిరి. కేవలము పత్రికలోని విజ్ఞాపనమునుజూచి ఆంధ్రులుకదలెదరా? బెజవాడలోను, మరి ఒకటి రెండు పల్లెలలోను సభలనుగావించిరి, నిరుడు బెజవాడలో చాలా గొప్పగా ఉత్సవము చేసిరి. బొంబయిదగ్గిరకళ్యాణిలో సభచేసిరి. తిరునల్వేలిలో రెవెన్యూ కౌన్సెల్ తాడేపల్లి శంకరశాస్త్రి (జిల్లా వైద్యాధికారి)గారి అధ్యక్షతక్రింద సాధు వరదరాజం పంతులుగారు ఆంధ్రోత్సవమును జరిపిరి. మద్రాసు ఆంధ్రమహాసభలో మామూలురీతిని మేయర్ కె. శ్రీరాములునాయుడుగారి యాజమాన్యమున సభజరిపిరి. ఈవిధముగ క్వచితుగా అచ్చటచ్చటజరుగుటతప్ప రాష్ట్రమంతట జరుగలేదు. ఆంధ్రరాష్ట్రసమస్యలు నేడు. దానిలో ప్రత్యేకరాష్ట్రనిర్మాణము ప్రధానసమస్య. తెలంగాణాకు కావలసినవివేరు. తెలంగాణములో సంవత్సరాదిఉత్సవములు జరిగినవనివినుటకానందముగుచున్నది. నూతన గ్రంథాలయ స్థాపనము, బూజుబట్టిన గ్రంథాలయములను బాగుచేయుట, హరిజనాభివృద్ధికై కృషి, ఆంధ్రభాషాసేవ, రైతుక్షేమమునుజూచుట మున్నగు విషయములకై పాటుబడవచ్చును.

* * * *

రాజీకుదరక మూడుసంవత్సరములపాటు స్థిరమంత్రివర్గముల నేనియమించుటకు ప్రభుత్వము తలంచినచో ముఖ్యముగ మద్రాసు ఎట్లుండునని ఆలోచనచేయుదము. అసలుస్థిరమంత్రివర్గముల నేర్పరచు టెందులకనగా అమాతుసం||ఆలోచనములోను బహుళసంఖ్యాకపక్షీయుల కాంగ్రెసు బలమును తగ్గించి ప్రభుత్వమును సమర్థించెడి పార్టీ బాగా బలపడి అనంతర (3సం||)ఎన్నికలలో అ(ప్రభుత్వ)పార్టీ అధికసంఖ్యాకులతో వచ్చుటకు, ఇప్పుడు మద్రాసులో నియమింపబడిన మంత్రివర్గమునకు ఒకపార్టీలేదు. వారిని సమర్థించే శాసనసభ్యులు ప్రత్యేకపార్టీగా ఏర్పడుటకైనను వీలులేదు. వారు అడుగులే వారిలో వారికిసరి. అతిగడుసుతనముగ బొబ్బిలి తనపార్టీ యీ మూగమంత్రులను సమర్థించవలెను. సర్ కూర్మాగారి నాయకత్వముతో స్థిరమంత్రివర్గము కూడ నియమింపబడునని నమ్ముటకు వీలులేదు- ఏలనన వ్యవహారనిర్వహణములో సర్-కూర్మాసమర్థుడు కావచ్చునుకాని ఒకరాజకీయపార్టీని నడిపింపగలిగిన తాంత్రికప్రజ్ఞ యున్నదాయని అందరిసందేహము-అందుచేత తిరిగి బొబ్బిలిరాజునే స్టేబిల్ మంత్రివర్గములో ప్రధానిగా నియమించెదరేమోయని స్ఫురించుచున్నది-పానుగల్లురాజు తర్వాత బొబ్బిలి చాల చతురతగలవాడు-కొంతవరకైన గవర్నమెంటుపార్టీని బలపరుప గలవాడు బొబ్బిలిఒక్కడే-అట్లైననూ అమూడుసంవత్సరములయనంతరముకూడ బొబ్బిలి తాత మరొకరైననూ కాంగ్రెసు పార్టీబలమును తగ్గించగలరనుట కష్టము.

* * * *

మద్రాసు రాజధాని కాంగ్రెసుసంఘము నుండి ౧౯౧౮లో ఆంధ్రరాష్ట్రసంఘము వేరుచేయబడినది. అప్పటినుండియు ఆంధ్రవ్యక్తిత్వము ప్రకటింపబడుచునే యున్నది-ప్రకాశం, సాంబమూర్తిగారు ఆంధ్రరాష్ట్రసంఘ కార్యాలయము బెజవాడనుండి మద్రాసు మార్చినప్పుడు మదరాసునగరము ఆంధ్రులదా తమిళులదాయని వివాదమేర్పడినది. సత్యమూర్తిగారు తెలుగువారికిచోటులేదని తీవ్రవాదము చేసిరి- దానిపై ప్రకాశం సాంబమూర్తులు రాజగోపాలాచార్య సత్యమూర్తుల కుతంత్రములనుబయటపెట్టిరి-ఎట్టకేలకు ఆంధ్రులకే జయముకల్గెను-తర్వాత ఒకటిరెండుమునిసిపల్ [మద్రాసు] ఎన్నికలలో ప్రకాశం సాంబమూర్తుల మాటయే నెగ్గినట్లు. దానిపై రాజగోపాలాచారిగారు రాజకీయములనుండివిరమించినట్లును అనుకొనిరి- తర్వాత మద్రాసు రాజధాని యంతటను పార్లమెంటరీ బోర్డును ఏర్పరచగా దాని నాయకత్వము నాగేశ్వరరావు సాంబమూర్తులవద్దకేగెను-దానిపై తమిళనాయకరాజధాని పార్లమెంటరీబోర్డును రద్దుచేయించుటకు యత్నించిరి-అప్పుడు శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకత్వము రాజగోపాలాచారిగారికిలభించగా తమిళులు సంతసించుచున్నారు-ప్రకాశం సాంబమూర్తులు అనుసరించుచున్నారు-కాంగ్రెసు కార్యసంఘములో ఆంధ్రులకు సభ్యత్వములేకపోయినను ప్రకాశంసాంబమూర్తి లూరకొనుచున్నారనియు వకులఆక్షేపణ

(ప్రతులన్నియు ఖర్చగుటచే అలసించి "హిందువుల పండుగలు" అను గ్రంథము దొరకలేదని నిరాశచెందుచున్నారు.)

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy